


జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజా జ్యోతి

ప్రతిఅక్షరం - ప్రజల కోసం

## వరంగల్

ఆదివారం 29 సెప్టెంబర్ 2024

హన్మకొండ - భూపాలపల్లి - ములుగు - మహబూబాబాద్ - జనగాం

# అనుమతులు గోరంత..
# తవ్వకాలు కొండంత..



- ప్రకృతి అందాన్ని సర్వనాశనం చేసిన కంపెనీ
- యద్దేచ్ఛగా సహజ సంపద లూటి
- నేషనల్ హైవే పేరుతో కోట్ల రూపాయల విలువ చేసే మట్టి తరలింపు
- గత నాలుగు నెలలుగా జరుగుతున్న తవ్వకాలు

- మిగతా2లో

**ఇనుగుర్తి సెప్టెంబర్ 28 (ప్రజా జ్యోతి):**
మండలంలో కాంట్రాక్టర్ గుట్టను తొవ్వేస్తున్న సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.ఓ పెద్ద గుట్టపై కన్నేసిన కాంట్రాక్టర్ కోట్ల విలువ చేసే మట్టిని నాలుగు నెలలుగా భారి యంత్రాలతో తొడెస్తున్నారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు.వివరాలోకి వెళితే మండంలం లోని తారసింగ్ తండ గ్రామ పంచాయతీ పరిధిలో సర్వే నెంబర్ 311 లో నేషనల్ హైవే పేరిట శ్రీ ఇన్ ప్రా టెక్ కంపెనీ పేరుతో గుట్టను గత నాలుగు నెలలుగా భారీ వాహనాలలో తరలిస్తూ ప్రకృతి అందాన్ని సర్వనాశనం చేస్తున్నారు.మండలంలో ఎటుచూసిన పచ్చని కొండలు,ఎర్రటి మొరం గుట్టలు ప్రకృతి సంపద సుందరంగా ఉంటుంది.అలాంటి అందాలు ఉన్న ఈ మండలంలో గుట్టలలో మొరం తవ్వకాలు జరుగుతున్నాయి.గ్రానైట్,కంకర క్వారీల మాదిరిగానే మొరం తవ్వకాలకు భూగర్భ గనుల శాఖ నుంచి అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి.ఇవి పర్యావరాణాన్ని దృష్టిలో ఉంచుకొని రెవెన్యూ,భూ గర్భజలాలు,నీటి పారుదల శాఖల వారు తవ్వకాలకు అనుమతి ఇస్తారు.కాని ఇప్పటి వరకు అధికారులు ఎంత వరకు అనుమతి ఇచ్చారు.ఎంత వరకు తొవ్వుతున్నారనే విషయాన్ని గ్రామస్థులు చర్చించుకుంటున్నారు.నాలుగు నెలలుగా గ్రామంలో ఎంతో ఆహ్లాదకరంగా ఉన్న గుట్టను అంతం చేస్తున్నారని,గుట్ట కాస్త చదను అయ్యాక ఎవరో కబ్జా చేస్తారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు

# రేబిస్ వ్యాధి నివారణపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

**- అదనపు కలెక్టర్ సంధ్యారాణి**

**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి):**



రేబిస్ వ్యాధి నివారణపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని అదనపు కలెక్టర్ సంధ్యారాణి అన్నారు. ప్రపంచ రేబిస్ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా పశు వైద్య మరియు పశు సంవర్ధక శాఖ, వరంగల్ జిల్లా మరియు జంతు సంక్షేమ సంఘము (జంతు హింస నివారణ సంఘము) ఆధ్వర్యంలో శనివారం వరంగల్ నాయుడు పెట్రోల్ పంప్ వద్ద గల స్థానిక తెలంగాణ రాష్ట్ర సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాల (బాలికలు)లో నిర్వహించిన అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా అడిషినల్ కలెక్టర్ సంధ్యా రాణి, జెడ్పీ సీఈఓ రామిరెడ్డి, జిల్లా పంచాయితి అధికారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా 350 మంది విద్యార్థినులు మరియు పోలిసుల సహకారముతో ర్యాలి నిర్వహించి రేబిస్ వ్యాధిని గూర్చి నినాదాలు చేసి ప్రజల్లో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో రేబిస్ వ్యాధి వ్యాప్తి, లక్షణాలు, నివారణ చర్యలు, టీకాల గూర్చి మనుష్యులలో, పశువుల్లో, ముఖ్యంగా పెంపుడు కుక్కలు, వీధి కుక్కల గూర్చి జిల్లా పశు వైద్య మరియు పశు సంవర్ధక శాఖాధికారి డా.యం. బాలకృష్ణ వివరించారు. ప్రపంచ రేబిస్ దినోత్సవాన్ని పురస్కరించుకొని వరంగల్ జిల్లాలోని ప్రాంతీయ పశు వైద్యశాలల్లో మరియు అన్ని మండల కేంద్రాల్లోని ప్రాథమిక పశువైద్య కేంద్రాల్లో మూకుమ్మడిగా (501) పెంపుడు కుక్కలకు ఉచితముగా టీకాలు వేసి రేబిస్ వ్యాధి పట్ల ప్రజల్లో అవగాహన కల్పించామని అన్నారు. జిల్లా పంచాయితి అధికారి జెడ్పీ సీఈవో రామిరెడ్డి ప్రసంగిస్తూ విద్యార్థులు గ్రామీణ ప్రజల్లో రేబిస్ వ్యాధి పట్ల అవగాహన కల్పించాలన్నారు. అలాగే వరంగల్ కార్పోరేషన్ నుండి డా. కరాబు గోపాల్ సహాయ సంచాలకులు పాల్గొని, కార్పోరేషన్ నుంచి వీధి కుక్కల సంతతి నియంత్రణ పట్ల తీసుకుంటున్న చర్యల గూర్చి వివరించారు. మామునూరు ప్రాంతీయ పశు సంవర్ధక శాఖ శిక్షణ కేంద్రం సహాయ సంచాలకులు డా.టి, బాలోజి ప్రసంగిస్తూ వ్యాధి తీవ్రత, తక్షణ చర్యల గూర్చి వివరించారు. ఈ కార్యక్రమంలో డా.బి. వెంకట్ రాజ్ , జిల్లా పశు వైద్య కార్యాలయ సిబ్బంది, మరియు కళాశాల ప్రధానోపాధ్యాయులు, ఉప ప్రధానోపాధ్యాయులు, ఇతర ఆధ్యాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులకు రేబిస్ వ్యాధి గురించి వ్యాస రచన పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు.

# రేసోనెన్స్ జూనియర్ కాలేజీ ఆధ్వర్యంలో రేసో తరంగ్ 2024 వేడుకలు







**హన్మకొండ, సెప్టెంబర్ 28(ప్రజా జ్యోతి):**

రేసోనెన్స్ జూనియర్ కాలేజీ ఆధ్వర్యంలో రేసో తరంగ్ 2024 వేడుకలను శనివారం హనుమకొండ ములుగు రోడ్డు వెంకటేశ్వర గార్డెన్ లో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ, ఏపీ ఇన్ కామ్ టాక్స్ కమీషనర్ లావుడియా జీవన్ లాల్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇన్ కామ్ టాక్స్ కమీషనర్ లావుడియా జీవన్ లాల్ మాట్లాడుతూ రేసోనెన్స్ యాజమాన్యం విద్యార్థులకు మంచి విద్య అందిస్తుందని మంచి పేరు పొందుతుందని అన్నారు. విద్యార్థులు గేమ్స్ తో పాటు ఉన్నత చదువులు చదివి మంచి ఉద్యోగాలు సాధించాలని కోరారు. పాఠశాలలు కళాశాలలో అన్ని రకాల విద్యార్థులు ఉంటారని అందరూ ఒకే స్రీమ్లో రాణించలేకపోవచ్చు కానీ అందరిలోనూ వివిధ రంగాలలో రాణించడానికి కావలసిన శక్తియుక్తులు నైపుణ్యాలు ఉంటాయని ఉపాధ్యాయులు నిర్వాహకులు విద్యార్థుల్లో దాగి ఉన్న అద్భుతమైన నైపుణ్యాలను గుర్తించి వారిని ప్రోత్సహిస్తూ వారి వారి ఆసక్తిగల రంగాలలో వారిని రాణించేలా తీర్చిదిద్దాలని సూచించారు. జీవన్ లాల్ తన మనో రంజితమైన ప్రసంగంతో తను చదువుకునే రోజుల్లో తానేమి మెరుగైన ప్రతిభ గలవాడిని కాదని తన తల్లిదండ్రులు ఉపాధ్యాయులు తనలో దాగి ఉన్న ప్రతిభ పాటవాలను గుర్తించి తనకు అర్థమయ్యేలా చేసి ప్రోత్సహించడం వల్లనే ఒక సాధారణ విద్యార్థి ఈరోజు ఐఆర్ఎస్ స్థాయికి చేరుకున్నానని అన్నారు. తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ లకు ఇన్కమ్ టాక్స్ కమిషనర్ గా సేవలు అందించగలుగుతున్నానని ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో రేసోనెన్స్ చైర్మన్ లెక్కల రాజిరెడ్డి, డైరెక్టర్లు లెక్కల మహేందర్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ ఆదర్శ పాఠశాలల తుది దశ పనులను త్వరగా పూర్తి చేయాలి





**-జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య.**

**హనుమకొండ జిల్లాప్రతినిధి, సెప్టెంబర్ 27, ప్రజా జ్యోతి.**

ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలను మెరుగుపరిచేందుకు అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనులు తుది దశకు చేరగా వాటిని త్వరగా పూర్తి చేసేందుకు సంబంధిత శాఖల అధికారులు చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో చేపట్టిన వివిధ పనులకు సంబంధించి డీఈవో వాసంతి, జెడ్పి సీఈవో విద్యాలత, డిఆర్డీవో నాగ పద్మజ, ఎంపీడీవోలు, ఎంపీఓ, ఎంఈవో, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి, తదితర శాఖల ఈఈ, డిఈ, ఏఈలతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలో వివిధ మండలాల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు సంబంధించిన వివరాలతో పాటు నిర్మాణ దశలో ఉన్న వివిధ పనుల పురోగతిపై సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఏవైన చిన్న చిన్న పనులు ఉంటే వాటికి ముందు ప్రాధాన్యత నిచ్చి పూర్తి చేయాలన్నారు. పాఠశాలల్లో అభివృద్ధి పనులను నాణ్యతగా వేగవంతంగా పూర్తి చేసేందుకు ఆయా శాఖల అధికారులు సమన్వయంతో త్వరగా పూర్తి చేయాలన్నారు. పది రోజుల్లో అభివృద్ధి పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనులను పెండింగ్ లో ఉండకుండా చర్యలు చేపట్టాలన్నారు. అదేవిధంగా మన ఊరు మనబడి కార్యక్రమంలో చేపట్టిన పనులలో ఎక్కడైనా చిన్నచిన్న పనులు ఉన్నట్లయితే వాటిని పూర్తి చేయాలన్నారు. అంగన్వాడి పాఠశాలల్లో చేపట్టిన పనులను కూడా త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో సిపిఓ సత్యనారాయణ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి రాజమణి, ఆర్ అండ్ బి ఈఈ సురేష్ బాబు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# అమ్మ పేరుతో ఒక్క మొక్క

**ఆత్మకూరు,సెప్టెంబర్ 28 ,ప్రజాజ్యోతి**

ఆత్మకూరు మండలం పెద్దాపూర్ పాఠశాలలో హెచ్ఎం బిక్షపతి అధ్యక్షతన ఘనంగా "అమ్మ పేరుతో ఒక్క మొక్క " అనే నినాదముతో విద్యార్థులతో 200 చెట్లు నాటడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ జడ్పిటిసి కక్కెర్ల రాజు, మాజీ ఉప సర్పంచ్ కక్కెర్ల సుధాయ్య పాల్గొని ఎర్త్ ఫౌండేషన్ పెద్దాపూర్ ప్రాథమిక పాఠశాలను దత్తత తీసుకొని ఈ పాఠశాలను అభివృద్ధి చేయుటకు చేస్తున్న కృషికి వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఎర్త్ ఫౌండేషన్ డైరెక్టర్ వెన్నెల, రాజు, పి ఈ టి రవి, వాలంటీర్ మీనాక్షి తల్లిదండ్రులు అశోక్, ప్రేమ్ కుమార్ గ్రామ అధికారులు ఇందులో పాల్గొనడం జరిగింది.



# అనుమతులు గోరంత..
# తవ్వకాలు కొండంత..



**-మొదటిపేజీ తరువాయి**

**తహశీల్దార్ వివరణ...**

కొమటిపల్లి రెవెన్యూ పరిధిలోని తారసింగ్ తండ గ్రామ పంచాయతీ లో గల సర్వే నెంబర్ 311లో శ్రీ ఇన్ ఫ్రా కంపెనీ కి మొదట 1 హెక్టర్ కు అనుమతి ఇచ్చామని తిరిగి అదే సర్వే నెంబర్ లో 2.52 హెక్టర్ కు అనుమతి ఇచ్చామని మొత్తానికి సర్వే నెంబర్ 311లో 3.52 హెక్టర్ కు తవ్వకానికి అనుమతి ఇచ్చి హద్దులను ఏర్పాటు చేశామన్నారు.హద్దులు దాటి తవ్వకాలు జరిపినట్లయితే తప్పక చర్యలు తీసుకుంటాం.

# అంబేద్కర్ అభయ హస్తం పథకాన్ని వెంటనే అమలు చేయాలి.

**-డి హెచ్ పి ఎస్ నాయకులు**




**భూపాల్ పల్లి టౌన్, ప్రజా జ్యోతి, సెప్టెంబర్ 28 :**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా డి.హెచ్. పి .ఎస్ దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో జయశంకర్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా DHPS జిల్లా కార్యదర్శి రాసపల్లి భద్రయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ దళితులకు అంబేద్కర్ యువజన పథకాన్ని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం లో దళితుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఎస్సీ కార్పొరేషన్ సబ్సిడీ నిధులను వెంటనే విడుదల చేయాలని కోరారు. దళితవాడలో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు ద్వారా మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు దళిత విద్యార్థులకు ఉపకార వేతనాలను వెంటనే విడుదల ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్ర్యమంలో డి హెచ్ పి ఎస్ నాయకులు పీక రవి,సింహాద్రి,రవీందర్,శంకర్,లావణ్య,సంధ్యతదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు సైకిళ్ళు అందజేత



**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి):**
నగరంలోని కొత్తవాడలో గల గిర్మాజీపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న నలుగురు పేద విద్యార్థిని విద్యార్థులకు శనివారం సైకిళ్ళు పంపిణీ చేశారు. చకిలం అవినాష్ మరియు వైజయంత్ (ఏజె పెడల్స్ సంస్థ) తరుపున తల్లిదండ్రులు లేని పేద విద్యార్థిని విద్యార్థులకు ఈ సైకిళ్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మట్వాడ ఇన్స్పెక్టర్ తుమ్మ గోపి హాజరై మాట్లాడుతూ పెద్ద మనసుతో పేద పిల్లలకి సహాయ సహకారాలు అందించాలన్న ఆలోచనతో ముందుకు వచ్చిన దాతలకి ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థిని విద్యార్థులు ఆర్థికపరంగా పేదలే కానీ మేదస్సులో కాదని వీరిని ప్రోత్సహిస్తే సమాజాభివృద్ధికి దోహదపడతారన్నారు. పూర్వం గొప్ప గొప్ప స్థానాల్లో నిలిచిన వారంతా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్నవారేనని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయని పి నాగమణి, ఎం భూపాల్, బుచ్చిరెడ్డి, సరోజినీ దేవి, జే.రాజు,మహమ్మద్ అప్సర్, రమాదేవి, సంపత్ కుమార్, శకుంతల దేవి, జ్యోతి, ఉమాదేవి, రమాదేవి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుదాఘాతంతో కాడెద్దులు మృతి

**– కన్నీటి పర్యాంతమైన కౌలు రైతు దంపతులు**



**మరిపెడ,సెప్టెంబర్28(ప్రజా జ్యోతి) :**
విద్యుదాఘాతంలో కాడెద్దులు మృతి చెందిన సంఘటన మరిపెడ మండలం మూలమర్రితండ గ్రామ పంచాయతీ శివారు వ్యవసాయ క్షేత్రంలో శనివారం చోటు చేసుకుంది.బాధిత కౌలు రైతు భూక్య బిచ్చ కథనం ప్రకారం... మూలమర్రితండాకు చెందిన కౌలు రైతు భూక్య బిచ్చ వ్యవసాయ పనుల నిమిత్తం తన కాడెద్దులను తొలుకుని వెలుతున్నాడు.ఈ క్రమంలో వ్యవసాయ క్షేత్రాల డొంకదారికి ఆనుకొని ఉన్న విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ఎర్త్ తీగకుఎద్దులు తగిలాయి.దీంతో విద్యుత్ షాక్కు గురైన కాడెద్దులు అక్కడి అక్కడే మృతి చెందాయి.మృతి చెందిన కాడెద్దుల విలువ రూ. 1.50 లక్షలు ఉంటుందని, వ్యవసాయం చేసే అదును సమయంలో ఎద్దులను కోల్పోవడం తమకు చేయి విరిగినంతా పనయిందని కౌలు రైతు దంపతులు బిచ్చ, లింగమ్మ బోరున విలపించారు. తమను ప్రభుత్వం ఆధుకోవాలని బాధిత కౌలు రైతు దంపతులు వేడుకున్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి





**రాయపర్తి మండలం సెప్టెంబర్ 28 ప్రజా జ్యోతి :**
స్థానిక ఎమ్మెల్యే హనుమండ్ల యశస్విని ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు శనివారం రాయపర్తి మండలంలోని పలు బాధిత కుటుంబాలను పరామర్శించిన పాలకుర్తి నియోజకవర్గం ఇన్చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి. రాయపర్తి మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కాసరబోయిన కొమ్మురయ్య , గత కొన్ని రోజుల క్రితం మరణించగా, శనివారం వారి, చిత్రపటానికి పూలమాలలు వేసి,నివాళు లర్పించి,కుటుంబా సభ్యులను పరామర్శించిన నియోజకవర్గ ఇంచార్జ్ హనుమాన్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి. అనంతరం మైలారం గ్రామానికి చెందిన కొమ్ము రంగయ్య కుమారుడు కొమ్ము రామకృష్ణ గత కొద్ది రోజుల క్రితం మరణించగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన నియోజకవర్గ ఇంచార్జ్ హనుమాన్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి. అనంతరం శివరాంపురం,(మొరిపిరాల ఆర్.ఎన్.ఆర్ కాలనీ ) గ్రామానికి చెందిన గ్రామ పార్టీ యూత్ అధ్యక్షులు చెడుపాక రాజు వాళ్ళ తాత వెంకటాయ్య ఆరోగ్యం క్షీణించగా ,వారినీ, కలిసి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నరు. అనంతరం సుభాష్ తండాకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బాదావత్ దస్మా , బాదావత్ బిచ్చ గత కొద్దిరోజుల క్రితం మరణించగా, వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి ఆర్థిక సహాయం అందించి ప్రగడ సానుభూతి తెలియపరచిన నియోజకవర్గ ఇంచార్జ్ హనుమాన్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రెడ్డి వెంట తొర్రూర్ బ్లాక్ అధ్యక్షులు హమ్య నాయక్,మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రేడ్డి, నియోజకవర్గ నాయకులు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి , విజయ్ పాల్ రెడ్డి, రాయపర్తి పట్టణ అధ్

# గ్రామ పంచాయతీల తనిఖీలు





**పర్వతగిరి, సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి) :**
పర్వతగిరి మండలంలోని జిల్లా పంచాయతీ అధికారి రామ్ రెడ్డి గ్రామ పంచాయతీల తనిఖీ నిర్వహించారు. మండలంలోని అనంతారం, శ్రీనగర్ , మల్యాతండా, గూగులోతు తండా, జమాల్ పూర్, నారాయణ పూర్, దూప తండా గ్రామాలు పరిశీలించారు. అన్ని గ్రామాల్లో పంచాయతీ రికార్డులు, డంపింగ్ యార్డు, శ్మశాన వాటికలు, పల్లె ప్రకృతి వనాలు , నర్సరీ , పారిశుధ్యం పనులు, తెలంగాణ క్రీడా ప్రాంగణం , ప్లాంటేషన్ తదితర పనులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ మాలోతు శంకర్, ఎంపిఓ పాక శ్రీనివాస్, ఎపిఓ సుశీల్ కుమార్, పంచాయతీ కార్యదర్శులు దివ్య, ప్రియాంక, రాజు, అరుణ, శ్వేత, సుమలత , సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# పొంగులేటి పై ఈడీ దాడి పిరికిపంద చర్యే

**–ధనీయాకుల రామారావు**



**గార్ల, సెప్టెంబర్ 28(ప్రజా జ్యోతి) :**
రాష్ట్ర రెవెన్యూ,హౌజింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నివాసాల పై దాడిని పిరికిపంద చర్యగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ధనియాకుల రామారావు శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిపక్ష ప్రభుత్వాలున్న చోట బీజేపీ కేంద్ర ప్రభుత్వ దర్యాప్తు సంస్థలను ప్రయోగిస్తుందని కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వాలను లొంగదీసుకునేందుకు ఈడీని వినియోగిస్తుందని. ప్రతిపక్ష ప్రభుత్వాలను కులగొట్టడాన్నే మొదటి నుంచి బీజేపీ పనిగా పెట్టుకుందన్నారు. గట్టిగా మాట్లాడిన ప్రతిపక్షం ఎంపీల ఇళ్ల మీదకు ఈడీని పంపిచారని., భారత రాజ్యాంగానికి విరుద్ధంగా దర్యాప్తు సంస్థలను వాడుకుంటూ. కేంద్ర దర్యాప్తు సంస్థలను వినియోగిస్తున్నదని ఆయన మండిపడ్డారు. అందులో భాగంగా తమ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నివాసంపై ఈడీ దాడి జరిగిందని . ప్రభుత్వంలో ఆయన బలంగా పనిచేస్తూ, ప్రభుత్వ కార్యక్రమాలను బలంగా ప్రజలకు తీసుకెళుతున్నారన్న కారణంతోనే పొంగులేటి నివాసాల మీద ఈడీ, దాడి చేసిందని. ఈ దాడీని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని . బీజేపీ రాజకీయంగా ఎదుర్కోవాలేక ఆర్థికంగా దెబ్బతీసే కార్యక్రమాలు చేస్తుందని. ప్రతిపక్ష పార్టీల ధైర్యాన్ని దెబ్బతీసే కుట్రలను మానుకోవాలని పొంగులేటి శ్రీనివాస్ రాజకీయ లబ్ధి కోసం రాజకీయం చేసే నాయకుడు కాదని ఆయన ప్రజల నాయకుడని బలహీన వర్గాల అభిమాన నాయకుడిని భయపెట్టడం మీ తరం కాదని అన్నారు.

# జోనల్ స్థాయి క్రీడా పోటీల ప్రారంభోత్సవం





**-క్రీడా పోటీలలో పాల్గొన్న విద్యార్థులు**

**వర్ధన్నపేట సెప్టెంబర్ 28 ( ప్రజా జ్యోతి):**

వర్ధన్నపేట మండలంలోని కట్రియాల గ్రామం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో జిల్లాస్థాయి క్రీడా పోటీలకు ఎంపిక చేయడానికి అండర్ 14,17 సం ,, కేటగిరి వర్ధన్నపేట జోనల్ స్థాయి క్రీడా పోటీలు నిర్వహించబడుచున్నవి. ఈ క్రీడా పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమం స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు వర్ధన్నపేట ఎంఈఓ ఎం. శ్రీధర్ అధ్యక్షతన, (ఎస్ జి ఎఫ్ ఐ ) వర్ధన్నపేట జోనల్ కార్యదర్శి జి సోమన్న ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వరంగల్ జిల్లా డిసిఇబి సెక్రెటరీ జి కృష్ణమూర్తి ,వరంగల్ జిల్లా పీఈటి అసోసియేషన్ అధ్యక్షుడు జి వెంకటేశ్వర్లు ,ప్రధాన కార్యదర్శి జే రఘువీర్, కోశాధికారి ఎం వెంకటేశం , కట్రాల గ్రామ కార్యదర్శి శ్రీనివాస్, హాజరై విద్యార్థులకు క్రీడల ప్రాముఖ్యత గురించి మరియు ఈ మధ్యనే జరిగిన పారా ఒలంపిక్స్ నందు మన జోనుకు సంబంధించినటువంటి కల్లెడ గ్రామ విద్యార్థిని కాంస్య పథకం గెలిచిన క్రమంలో ఆమెను స్ఫూర్తిగా తీసుకొని మీరు క్రీడల్లో రాణించాలని తెలియజేసినారు . శనివారం జరిగిన క్రీడా పోటీలలో వర్ధన్నపేట ,రాయపర్తి ,పర్వతగిరి మూడు మండలాల నుండి అన్ని యాజమాన్యల 32పాఠశాలల నుండి సుమారుగా 500 మంది బాలికలు, ఆయా పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు ,స్థానిక పాఠశాల ఏఏపిసి చైర్మన్ కేతమ్మ , స్థానిక పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ ప్రముఖులు మరియు క్రీడా ప్రేమికులు ,దాతలు, పాల్గొన్నారు. క్రీడలలో గెలుపొందిన బాలికలకు బహుమతి ప్రదానం చేయడం జరిగింది.

# కళాశాలలో అగ్నిపద్ స్కీం పై అవగాహన

**చిట్యాల( ప్రజా జ్యోతి )సెప్టెంబర్28 :**

స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం ప్రిన్సిపాల్ బి శ్రీదేవి అధ్యక్షతన చీఫ్ గెస్ట్ ఎయిర్ ఫోర్స్ అఫీషియల్ కార్పోరల్ ఏం సందీప్ అగ్నిపద్ స్కీం పై అవగాహన కల్పిస్తూ ప్రసంగించారు 17.1/2 సంవత్సరం నుండి 21 సంవత్సరాలు మధ్య ఉన్న విద్యార్థులందరూ అగ్ని వీరులుగా జాయిన్ కావాలని తెలిపారు కావలసిన విద్యార్థులు ప్రవేశ పరీక్షలపై పలు సూచనలు ఇచ్చారు.మౌఖిక పరీక్ష నిర్వహించి సమాధానాలను తెలిపిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి ఏం యుగంధర్ కళాశాలలు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# పురుగుల మందు తాగి యువకుడు ఆత్మహత్య.

**-ఎస్సై శ్రవణ్ కుమార్.**

**రాయపర్తి మండలం సెప్టెంబర్ 28 ప్రజాజ్యోతి :**



పురుగుల మందు తాగి యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలం లో పెరిక వేడు గ్రామంలో శనివారం చోటు చేసుకుంది.స్థానిక ఎస్. ఐ శ్రవణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం పెరికెడ్ గ్రామానికి చెందిన ఉపేంద్ర యాకయ్య దంపతుల కుమారుడు మణికంఠ(18) జీవితంపై విరక్తి చెంది శుక్రవారం గడ్డి మందు తాగి ఆత్మ హత్య కు పాల్పడ్డాడు.అనంతరం టూ వీలర్ పై ఇంటికి వచ్చి తాను గడ్డి మందు తాగానని తల్లిదండ్రులకు చెప్పగా వెంటనే కుటుంబ సభ్యులు అంబులెన్స్ లో హుటాహుటిన చికిత్స నిమిత్తం వరంగల్ ఎం.జీ.ఎం హాస్పిటల్ కు తరలించగా చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడని తెలిపారు. మృతుని తండ్రి యాకయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# ప్రవీణ్ కుమార్ గౌడ్ ను సన్మానించిన రాజనాల శ్రీహరి

**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి):**



రైస్ మిల్లర్ అసోసియేషన్ హన్మకొండ జిల్లా అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన పెద్ది ప్రవీణ్ కుమార్ గౌడ్ ను శనివారం గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి ఘనంగా సన్మానించారు. శ్రీహరి వెంట కూనూరు వాసుదేవ్ ఉన్నారు. ఈ సందర్భంగా శ్రీహరి మాట్లాడుతూ ప్రవీణ్ కుమార్ గౌడ్ గతంలో బీసీ కుల సంఘాల సలహాదారులుగా పనిచేశారు. ప్రస్తుతం వరంగల్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా పనిచేస్తూ మరియు క్రీడా సంఘాలకు సలహాదారులుగా అనేక సేవలు అందిస్తున్నారు. ప్రవీణ్ కుమార్ గౌడ్ ను రైస్ మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షుడుగా ఎన్నుకున్నందుకు అసోసియేషన్ బాధ్యులను ఈ సందర్భంగా అభినందించారు.

# ఆదివాసీ ఉద్యోగిపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

**-తుడుం దెబ్బ మండల అధ్యక్షుడు పూనేం సందీప్**

**కొత్తగూడ సెప్టెంబర్ 29(ప్రజాజ్యోతి ):**



ములుగు జిల్లా తాడ్వాయి రేంజ్ పరిధిలో దామర వాయి అటవీ ప్రాంతం లో అర్ధ రాత్రి భారీ యంత్రాల సహాయం తో అక్రమంగా చెట్లను ఓనర్ సూరజ్ రెడ్డి అతని అనుచరులు అడవిని ధ్వంసం చేస్తున్నారని సమాచారం రావడం తో విధి నిర్వహణలో అక్కడి కి వెళ్లి అడ్డుకోబోయిన సొలం శరత్ ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ అనే ఆదివాసీ ఉద్యోగి పై ఇనుప రాడ్ తో విచక్షణ రహితంగా దాడి చేయడాన్ని ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ తీవ్రంగా కండిస్తుంది.ఇటీవల కాలంలో రాష్ట్రం లో ఆదివాసీ ల పైన వలస గిరిజనేతరుల దాడులు ఎక్కువ అయ్యాయని. నాగుర్ కర్నూల్, జైనుర్,పెను బెల్లి ,అశ్వరావు పేట,లో ఇటీవల ఆదివాసీ మహిళలపై అత్యాచార ఘటనలు జరిగాయి.వలస నిరోధక చట్టానికి వ్యతిరేకంగా ఏజెన్సీ ప్రాంతానికి వలస వచ్చిన గిరిజనేతరులను తక్షణమే మైధన ప్రాంతానికి తరలించాలి.వలస వధుల వలన ఆదివాసీ సంస్కృతి సంప్రదాయాలు,హక్కులు చట్టాలకు ప్రమాదం ఉంది.దాడి కి పాల్పడిన గన్ను సూరజ్ రెడ్డి అతని అనుచరులపై ఎస్ సి ఎస్ టీ అట్రాసిటీ కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలి. విధి నిర్వహణలో దుండగులు చేత అతి కిరాతకంగా జరిగిన దాడిలో గాయపడిన సోలం శరత్ కి ప్రభుత్వం మెరుగైన చికిత్స అందించాలని కోరారు.

# నూతన అధ్యక్షునిగా నియమితులైన కృష్ణ ప్రసాద్.

**-అఖిల భారత పద్మశాలి యువజన**

**-విభాగం జిల్లా అధ్యక్షునిగా కృష్ణ ప్రసాద్.**

**-కమలాపూర్ మండల అధ్యక్షునిగా బొప్ప శివశంకర్.**

**- ప్రధాన కార్యదర్శిగా కందికట్ల ప్రశాంత్.**

**హనుమకొండ జిల్లా కమలాపూర్ సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి):**



హనుమకొండ జిల్లా అఖిలభారత యువజన విభాగం హనుమకొండ జిల్లా అధ్యక్షునిగా కమలాపూర్ మండలంలోని మర్రిపెల్లిగూడెం గ్రామానికి చెందిన పోరండ్ల కృష్ణ ప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా పెగడపల్లి గ్రామానికి చెందిన కందికట్ల ప్రశాంత్ ను నియమిస్తూ అఖిలభారత పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు బచ్చు ఆనందం శనివారం నియామక పత్రాలను అందజేశారు. మర్రిపెల్లిగూడెం చేనేత సహకార సంఘం అధ్యక్షునిగా, కేడీసీసీ బ్యాంకు డైరెక్టర్ గా పనిచేసిన పోరండ్ల కృష్ణ ప్రసాద్ గత రాజకీయ అనుభవంను దృష్టిలో ఉంచుకొని పద్మశాలి యువజన విభాగాన్ని బలోపేతం చేయడానికి జిల్లా పగ్గాలను అప్పగించడం జరిగింది. నూతనంగా అధ్యక్షునిగా నియమితులైన అధ్యక్షులు కృష్ణ ప్రసాద్, ప్రధాన కార్యదర్శి ప్రశాంత్ కమిటీకి సహకరించిన జిల్లా అధ్యక్షులు బచ్చు ఆనందం, రాష్ట్ర ఉపాధ్యక్షులు వడ్నాల నరేందర్,రాష్ట్ర కార్యదర్శి తౌటం రవీందర్ , ప్రధాన కార్యదర్శి కేదాసి వెంకటేశ్వర్లు, కమలాపూర్ మండల అధ్యక్షులు బొప్ప శివశంకర్,పోరండ్ల రమేష్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ, పద్మశాలీల సమస్యల సాధన కోసం కుల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తామన్నారు.

# డాక్టర్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు



**చిట్యాల( ప్రజా జ్యోతి ) సెప్టెంబర్ 28 :**
సీజనల్ వ్యాధుల పట్ల అధికంగా ప్రజలు రోగాల బారిన పడుతున్నారని సరైన సమయానికి మెరుగైన వైద్యాన్ని డాక్టర్లు అందుబాటులో ఉండి అందించాలని అన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని అన్నారు. శనివారం భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ శ్రీకాంత్ ఆసుపత్రి లేకపోవడంతో ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. విభాగాలలోని రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య చికిత్సలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. డెంగ్యూ టైఫాయిడ్ మలేరియా జ్వరాలతో బాధపడుతున్న వారి పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపి మెరుగైన వైద్యాన్ని అందించాలని డాక్టర్లకు సూచించారు.

# బాధిత కుటుంబానికి పరామర్శ



**కొడకండ్ల / జనగామ, సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి) :**
మండల కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ నేతి ఉపేందర్ తల్లి నేతి శశిరేఖ శనివారం మృతి చెందగా కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధరావత్ సురేష్ నాయక్ పార్టీ నాయకులతో కలిసి ఆమె పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఈ ఎం ఆర్ ఎస్ స్కూల్ ఎం ఇ ఓ సందర్శన

**కొత్తగూడ సెప్టెంబర్ 28(ప్రజాజ్యోతి ) :**
కొత్తగూడ మండలం పోగుళ్లపల్లి గ్రామం లో నూతనంగా నిర్మించిన ఏకలవ్య మోడల్ రెసిడెన్సియల్ స్కూల్ నిర్మాణం పూర్తి అయినందున లిఅక్టోబర్ 2 తేదిన ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ శంకుస్థాపన ఉన్నందున గౌరవ డి ఇ ఓ గారి ఆదేశానుసారం ఏకలవ్య స్కూల్ సందర్శించి వివిధ పనులను పరిశీలించిన కొత్తగూడ ఎం ఇ ఓ శ్రీ గుమ్మడి లక్ష్మి నారాయణ.



# రేషనలైజేషన్ జి.ఓ.25 నిబంధనలను మార్చాలి!

**-అశాస్త్రీయమైన సర్దుబాటు ప్రక్రియను నిలుపుదల చేయాలి**
**-ఉపాధ్యాయుల సర్దుబాటుతో బదిలీ అయిన ఎస్.జి.టి.లను రిలీవ్ చేయాలి**
**-యుఎస్‌పిసి డిమాండ్**



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 28(ప్రజాజ్యోతి) :**
తరగతి ఒక గది, తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండి విద్యార్థులను వారి తల్లిదండ్రులను ప్రభుత్వ పాఠశాలల వైపు ఆకర్షించవలసి ఉండగా అశాస్త్రీయమైన జి.ఓ. 25 అమలు చేయాలని పాఠశాల విద్యా సంచాలకులు జిల్లా కలెక్టర్లను ఆదేశించడాన్ని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ తీవ్రంగా ఖండిస్తు స్థానిక అంబేద్కర్ సెంటర్ లో నిరసన ప్రదర్శన చేశారు.ఈ సందర్భంగా టిఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ మల్లారెడ్డి,టిఫిటీఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ కవిత లు మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలలో 11 మంది విద్యార్థులకు ఇద్దరు ఉపాధ్యాయులు అదే విధంగా 60 మంది విద్యార్థులకు కూడా ఇద్దరే ఉపాధ్యాయులను కేటాయించాలని పేర్కొనడం అసంబద్ధమైన విషయం అన్నారు.ఇటీవల జరిగిన సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుల బదిలీలలో పాఠశాల విద్యా శాఖ పాటించిన నిబంధనలను కూడా అమలు చేయడకపోవడం పట్ల యు.ఎస్.పి.సి. ఆందోళన వ్యక్తం చేస్తుందన్నారు.ప్రతి ప్రాథమిక పాఠశాలలో ఇద్దరు ఉపాద్యాయులుండే విధంగా, 40 మంది వరకు ఇద్దరు, 60 మంది వరకు ముగ్గురు, ప్రతి 20 మంది విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుని చొప్పున కేటాయించాలని, ప్రతి ప్రాథమిక పాఠశాల కు ప్రధానోపాయుడిని నియమించి ఉపాధ్యాయులను భోదనేతర పనుల నుండి మినహాయించాలని యు. యసి. పి. సి. కోరుతుంది.నేటి సామాజిక పరిస్థితులను పరిగణలోనికి తీసుకొని ఉన్నత పాఠశాలలో ప్రతి 25 మంది విద్యార్థులకు ఒక సెక్షన్‌గా పరిగణించి ప్రభుత్వ ఉత్తర్వులు 25 ను సవరించాలని యుఎస్‌పిసి పక్షాన డిమాండ్ చేస్తున్నాము.డియస్సీ నియామకాలు జరగాల్సిన సమయంలో సర్దుబాటు ఉత్తర్వులు ఇవ్వటాన్ని బట్టి నియామకాలు ఇప్పట్లో చేసే ఉద్దేశ్యం లేదా అనే అనుమానం కలుగుతున్నది.ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియ ద్వారాన్కెన బదిలీ అయిన ఎస్.జి.టి. ఉపాధ్యాయులందరినీ రిలీవ్ చేయాలని కోరుచున్నాము అన్నారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో సూపరింటెండెంట్ కి మెమోరాండం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టిఎస్ యూటీఎఫ్, టిఫిటీఫ్, డిటిఎఫ్, ఎస్సి ఎస్టీ, సంఘాల జిల్లా బాధ్యులు షేక్ యాకూబ్ , బాలష్టి రమేష్, నెల్లూట్ల భాస్కర్, చాగంటి ప్రభాకర్, హుస్సేన్ మండలాల బాధ్యులు సంజీవ, బిక్షపతి, భీముడు, శ్రీనివాస్, యాకయ్య, జూమేలాల్, వీరస్వామి, ప్రవీణ్, హరినాయక్, మురళి, దుర్గయ్య, రాజశేఖర్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలి.





**- ఏఎన్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కొర్స.నర్సింహామూర్తి.**
**- భూ తాపాన్ని తగ్గించేందుకు అందరు కృషి చేయాలి.**
**- న్యాయవాది వాసం. నాగరాజు.**

**వెంకటాపురం సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి) :**
ములుగు జిల్లా వెంకటాపురం మండలం పచ్చదనం,పరి శుభ్రతను విద్యార్థులు విధిగా పాటించాలని మాజీ సర్పంచి కొర్స.నర్సింహామూర్తి పిలుపునిచ్చారు.స్వచ్ఛత హీ సేవలో భాగంగా పంచాయతీ కార్యదర్శి తాటి.మౌనిక చిరుతపల్లి బాలికల ఆశ్రమ పాఠశాలలో శనివారం సంస్కృతికకార్యక్రమాలు,వ్యాస రచన పోటీలు నిర్వహించారు.కబడ్డీ,కోకో వంటి క్రీడలు నిర్వహించారు.పోటీలో గెలుపొందిన వారికి ప్రధాన ఉపాధ్యాయులుసపక.నాగరాజు,మాజీసర్పంచికొర్స.నర్సింహామూర్తి,న్యాయవాదివాసం.నాగరాజుబహుమతులుప్రధానం చేశారు.ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ..ప్లాస్టిక్‌వాడకాన్నిక్రమంగాతగ్గించాలనిఅన్నారు.ప్లాస్టిక్ కారణంగా భూ తాపం పెరుగుతోందని,పకృతి విపత్తులు ఏర్పడి మానవాళికి ముప్పు సంభవించే ప్రమాదం ఉందని విద్యార్థులకు తెలిపారు.ఇంత చక్కటి కార్యక్రమం నిర్వహించినందుకు పంచాయతీ కార్యదర్శి మౌనిక ను ప్రధాన ఉపాధ్యాయదు నాగరాజు,ప్రజలు ప్రశంచించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు,ఉపాధ్యాలు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట

**-ఎమ్మార్వో నాగరాజు**

**నరసింహుల పేట సెప్టెంబర్ 28 (ప్రజా జ్యోతి) :**
నరసింహుల పేట మండల పరిధిలో ఆకేరు పరివాహక ప్రాంతంలో పలు గ్రామాలలో అక్రమంగా ఇసుక రవాణా జరుగుతుండగా పక్కా సమాచారం అందుకున్న మండల ఎమ్మార్వో నాగరాజు డంపు చేసిన ఐదు ట్రాక్టర్ల ఇసుకను శుక్రవారం రోజున బొజ్జన్నపేట గ్రామంలో గుర్తించి సీజ్ చేయడం జరిగింది. అట్టి డంపు చేసిన ఇసుకను ప్రభుత్వ నిబంధన మేరకు ఈనెల 30 వ తారీకు సోమవారం రోజు న ఉదయం 11 గంటలకు బుజ్జన్నపేట గ్రామంలో ఇసుక డంపు చేసిన ప్రదేశం వేలంపాట నిర్వహించబడును ఎమ్మార్వో నాగరాజు తెలిపారు. ఆసక్తి ఉన్నవారు వచ్చి పాల్గొనవచ్చా అన్నారు.



# దివ్యాంగ ఉపకరణాల శిబిరం

**చిట్యాల ( ప్రజా జ్యోతి ) సెప్టెంబర్ 28 :**

మండల కేంద్రంలో ని తహసిల్దార్ కార్యాలయంలో శనివారం మహిళా ,శిశు,దివ్యంగులువయోవృద్ధుల, ట్రాన్స్జెండర్స్ సంక్షేమ శాఖ ఆదేశాల తో జిల్లా సంక్షేమ శాఖ అధికారి చిన్నయ్య ఆధ్వర్యంలో అలిమ్ కో వారు ఏర్పాటు చేసిన దివ్యాంగులకు సహాయ ఉపకరణముల గుర్తింపు శిబిరం ఏర్పాటు చేయగా ముఖ్య అతిథిగా శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు హాజరై శిబిరమును ప్రారంభించారు. చిట్యాల, టేకుమట్ల , మొగుల్లపల్లి మండలాలకు సంబంధించిన దివ్యాంగులకు అర్హులైన వారిని గుర్తించి ఉచితంగా ఉపకరణములు రాబోయే మూడు నెలలలో అందజేస్తామని హామీ ఇచ్చారు . శిబిరమునకు మొత్తం 500 దివ్యంగులు హజరుకాగా . వారిలో చిట్యాల మండలం - 77 టేకుమట్ల -67 మొగుళ్ల పెల్లి- 67 మొత్తం 211 దరఖాస్తులు దరఖాస్తులను అందించారు. దరఖాస్తులన్నీ ఆన్లైన్లో పొందుపరిచి అర్హులైన అందరికీ



ఉపకరణాలు ఇప్పిస్తామని తెలిపారు.ఈ సమావేశానికి తహసిల్దారు హేమ ప్రజా ప్రతినిధులు, సిడిపిఓ అవంతి , అంగన్వాడీ టీచర్ తదితరులు పాల్గొన్నారు

# హెల్త్ క్యాంప్లపై కార్పొరేట్ ఆసుపత్రులు చొరవ చూపాలి

**చిట్యాల( ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 28 :**

హెల్త్ క్యాంపు ల పట్ల కార్పొరేట్ ఆసుపత్రుల యాజమాన్యాలు చొరవ చూపాలని శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ అన్నారు. శనివారం మండలంలోని జూకల్లు గ్రామంలో హనుమకొండ కేంద్రానికి చెందిన శరణ్య ఆసుపత్రి యాజమాన్యం ఆధ్వర్యంలో జరిగిన హెల్త్ క్యాంప్ ను శాసనసభ్యులు ఘంట సత్యనారాయణ ప్రారంభించారు. జూకల్ గ్రామ వాస్తవ్యుడైన ప్రముఖ వ్యాపారి చాడ సుదర్శన్ రెడ్డి దంపతుల నేతృత్వంలో ఏర్పాటుచేసిన హెల్త్ క్యాంపులో సుమారు 500 మందికి ఉచిత వైద్య పరీక్ష నిర్వహించి రక్త పరీక్షలు డయాబెటిస్ రక్తపోటు పరీక్షలను జరిపించడంతోపాటు మందులను ఉచితంగా పంపిణీ చేశారు. అనంతరం శాసనసభ్యులు సత్యనారాయణరావు మాట్లాడుతూ పేద ప్రజలు కార్పొరేట్ ఆసుపత్రికి వెళ్లడానికి సందర్భంలో ప్రభుత్వం అండగా ఉంటూ 10 లక్షల వరకు ఆరోగ్య బీమా కల్పిస్తుందని అన్నారు



అత్యాధునిక పరికరాలతో ప్రభుత్వం ఆస్పత్రులను ఏర్పాటు చేసిందని తెలిపారు. గ్రామాలలో వైద్యులను అధిక మొత్తంలో ఏర్పాటు చేసి రోగాల బారిన పడకుండా ప్రజలను కాపాడాలని కోరారు

# "రాజీ మార్గమే రాజమార్గం"






-" ఇరు పక్షాలు రాజీపడితే"

-" ఇరుపక్షాలు గెలిచినట్లే

-సురేష్ ,సీనియర్ సివిల్ జడ్జి.

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 28(ప్రజాజ్యోతి)**

నేషనల్ లోక్ అదాలత్ లో కేసును రాజీ చేసుకోడం వలన ఇరుపక్షాలు గెలిచినట్లేనని అదే కోర్టులో జడ్జిమెంట్ వస్తే ఒక పక్షమే గెలుస్తుందని,మరోపక్షం ఓడిపోతుందని, ఓడిపోయినోడు కోర్టులో ఏడిస్తే,గెలిచినోడు ఇంటికి పోయి ఏడుస్తాడని సామెత అందుకనే లోక్ అదాలత్ లో కక్షి దారులు కేసులను రాజీ చేసుకుని ఇరువురు తమ తమ కుటుంబాలతో సుఖ: సంతోషాలతో ప్రశాంతమైన జీవితం గడపాలని సీనియర్ సివిల్ జడ్జి సురేష్ అన్నారు. మహబూబాబాద్ జిల్లా కోర్టు, ఇన్ ఛార్జి జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి. రవీంద్రశర్మ అదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ మహబూబాబాద్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన న్యాయ విజ్ఞాన సదస్సులో సీనియర్ సివిల్ జడ్జి సురేష్ మాట్లాడుతూ పై విధంగా చెప్పడం జరిగింది.వివిధ కేసుల్లో కక్షిదారులు తమ కేసులను రాజీ కుదుర్చుకోవాలని సూచిం చారు.జాతీయ లోక్ అదాలత్ లో రాజీపడ గలిగే క్రిమినల్,సివిల్ భూ తగాదా, మోటార్ వాహన ప్రమాదం, వివాహ, కుటుంబ తగాదా కేసులు, బ్యాంకు,చెక్ బౌన్స్, ఎలక్ట్రిసిటీ, చిట్ ఫండ్స్, డిజాస్టర్ మేనేజ్మెంట్, ఇన్సూరెన్స్,ఎక్సైజ్,విద్యుత్ చోరీ (దొంగతనాలు),ట్రాఫిక్, ఈ చలాన్ కేసులను ఇరుపక్షాల అంగీకారంతో పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు.కక్షిదారులు తమ కేసుల వివరాలను సంబంధిత కోర్టుల్లో తెలియజేసి రాజీ కుదుర్చుకుని కుటుంబసభ్యులతో ప్రశాంతమైన జీవితాన్ని గడపాలన్నారు. ఈ సమావేశంలో జూనియర్ సివిల్ జడ్జి తిరుపతి, న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు పద్మాకర్ రెడ్డి, జిల్లాకోర్టు పబ్లిక్ ప్రాసెక్యూటర్, చిలుకమారి వెంకటేశ్వర్లు, జిల్లా కోర్ట్ పరిపాలనధికారి క్రాంతికుమార్, న్యాయవాదులు,పోలీసు అధికారులు,కోర్టు కానిస్టేబుల్లు,కోర్టు సిబ్బంది,కక్షిదారులు తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ, దసరా ఉత్సవాలకు ఏర్పాట్లను సిద్ధం చేయాలి

## -హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి



**హన్మకొండ, సెప్టెంబర్28(ప్రజా జ్యోతి):**

అక్టోబర్ 2నుండి ప్రారంభమయ్యే బతుకమ్మ, దసరా ఉత్సవాలకు అధికారులు అన్ని ఏర్పాట్లను సిద్ధం చేయాలని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎ. వెంకట్ రెడ్డి అన్నారు.శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో దేవాదాయ, రెవెన్యూ, విద్యుత్, సాగునీటిపారుదల, మున్సిపల్, పంచాయతీరాజ్, పోలీస్, మత్స్య, తదితర శాఖల అధికారులతో పాటు వేయి స్తంభాల గుడి, పద్మాక్షమ్మ దేవాలయం, మెట్టుగుట్ట, తదితర ఆలయాల అర్చకులతో బతుకమ్మ, దసరా ఉత్సవాల ఏర్పాట్లపై సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో, నగర పరిధిలో మహిళలు బతుకమ్మ ఆడుకునే ఆలయాల వద్ద పారిశుద్ధ్య నిర్వహణ, విద్యుత్ దీపాలు ఏర్పాట్లను సంబంధిత శాఖల అధికారుల సిద్ధం చేయాలన్నారు.పారిశుద్ధ్య నిర్వహణ ఎప్పటికప్పుడు జరిగేలా చర్యలు చేపట్టాలని, బతుకమ్మ నిమజ్జనం అనంతరం పారిశు ద్ధ్యం సక్రమంగా జరిగే విధంగా చూసుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఎక్కడ కూడా చిన్న ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. నిమజ్జనం చేసే చెరువుల వద్ద తగిన ఏర్పాట్లను అధికారులు సమన్వయంతో సిద్ధం చేయాలన్నారు.వేయి స్తంభాల దేవాలయం, పద్మాక్షి దేవాలయం, మెట్టు రామలింగేశ్వర స్వామి దేవాలయాల వద్ద ప్రభుత్వం తరఫున చేయాల్సిన ఏర్పాట్లను గురించి అర్చకులు గంగు ఉపేంద్ర శర్మ, శంకర శర్మ, విష్ణువర్ధనాచార్యులు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ సునీత మాట్లాడుతూ దేవాదాయ శాఖ తరపున ఆలయాల వద్ద బతుకమ్మ, దసరా ఉత్సవాలకు ఏర్పాట్లను చేస్తున్నట్లు తెలిపారు. మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో నగరంలోని ఆలయాల వద్ద పారిశుద్ధ్య నిర్వహణ ఏర్పాట్లను ఇప్పటికే మొదలుపెట్టినట్లు ముఖ్య వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ రాజేష్ తెలిపారు. పోలీస్ శాఖ తరపున బతుకమ్మ ఉత్సవాలకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేయనున్నట్లు డీసిపి రవి పేర్కొన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ లలితా దేవి మాట్లాడుతూ ఆలయాల వద్ద వైద్య శిబిరం ఏర్పాటు చేయడంతోపాటు అంబులెన్స్ ని సిద్ధంగా ఉంచుతామన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో వై. వి. గణేష్, జడ్పీ సీఈవో విద్యాలత, డిఆర్డిఓ నాగ పద్మజ, డిపిఓ లక్ష్మీ రమాకాంత్, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు వెంకటేష్, డాక్టర్ నారాయణ, హనుమకొండ ఏసిపి దేవేందర్ రెడ్డి, వివిధ శాఖల అధికారులతో పాటు ఎంపీడీవోలు పాల్గొన్నారు.

# ఈవీఎం గోదాములను తనిఖీ చేసిన కలెక్టర్



వరంగల్ సిటీ, సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి):

ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ల (ఈవీఎంల)ను భద్రపరిచిన గోదాములను జిల్లా కలెక్టర్ డా. సత్య శారదా ఆదనవు కలెక్టర్ సంధ్యారాణితో కలసి శనివారం అధికారులు, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తనిఖీ చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే సాధారణ తనిఖీలలో భాగంగా ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డు లోని ఈవీఎం గోదాములను కలెక్టర్ పరిశీలించారు. ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ గోదాంలకు సంబంధించిన రికార్డులు, కట్టుదిట్టమైన భద్రత చర్యలు, సీసీ కెమెరాల నిరంతర పర్యవేక్షణ గురించిన వివరాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈవీఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ గోదాములను పరిశీలించిన అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రికార్డుల నిర్వహణ, భద్రతా చర్యలు, సీసీ కెమెరాల  నిరంతర పర్యవేక్షణ, పోలీస్ బందోబస్తు పటిష్టంగా ఉండాలన్నారు. ఈ తనిఖీలో నాయబ్ తహసీల్దార్ రంజిత్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పర్వతగిరి మండల డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ నూతన ఏమిటి  ఎన్నిక

పర్వతగిరి, సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి)



మండల కేంద్రంలో పర్వతగిరి జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాల ఆవరణలో డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ఎన్నికలు నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఎన్నికల ఆఫీసర్గా జిల్లా అధ్యక్షులు గోవిందరావు హాజరై ఈఎన్నికలో మండలఅధ్యక్షులుగా మహంకాళి రామస్వామి, ప్రధాన కార్యదర్శిగా, బోలుగొడ్డుశ్రీధర్, ఉపాధ్యక్షులు పోశాల చంద్రశేఖర్, ఉపాధ్యక్షురాలుగా టి శాంతి కిరణ్, జిల్లా కౌన్సిలర్ లు గాదే ఎల్లరాజు, కల్లూరి సుభాసిని, కార్యదర్శులుగా జీ స్వామి, గుగులోతు కిషన్, శ్రీరాముల విజయకుమార్, ఆడిట్ కన్వీనర్ గా సలుగు రవీందర్, ఆడిట్ సభ్యులుగా టి రఘు, సాయి రామ్ కుమార్ లను నియమించారు. ఈ సందర్భంగ జిల్లా అధ్యక్షులు గోవిందరావు మాట్లాడుతూ ఇతర ఉపాధ్యాయ సంఘాల రాష్ట్ర బాధ్యులు కొంతమంది మాట్లాడుతూ త్వరలోనే ఏకీకృత సర్వీసు రూల్స్ సమస్య పరిష్కరిస్తామని చెబుతున్నారు, కానీ 20 సంవత్సరాల నుండి కానీ ఏకీకృత సర్వీసు రూల్స్ సమస్యఅతి త్వరలో అనడం ఉపాధ్యాయులను మోసం చేయడమే అనిఆయన విమర్శించారు. నాలుగు పెండింగ్ డీ ఎ లనువిడుదల చేయాలని ,ఏకీకృత సర్వీస్ రూల్స్ సమస్యను, పరిష్కరించాలని బదిలీ అయిన ఎస్జీటీలను రిలీవ్ చేయాలని, అశాస్త్రమైన జీవో 25 ను రద్దు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్, ఎల్ల రాజు సుభాషిని, కిషన్ ,చంద్రశేఖర్, శాంతి కిరణ్ ,స్వామి ,రఘు, సాయికిరణ్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా భగత్ సింగ్ జయంతి వేడుకలు



కేసముద్రం, సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి):

మండలం లోని కల్వల జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో దేశ స్వాతంత్రం కోసం అతిపిన్న వయసులోనే ఉరికంబాన్ని ముద్దాడి  ప్రాణ త్యాగం చేసిన అమరవీరుడు భగత్ సింగ్ జయంతిని ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండారు నరేందర్ మరియు ఉపాధ్యాయులు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా హెచ్ ఏం నరేందర్ మాట్లాడుతూ విద్యార్థులంతా భగత్ సింగ్ ను ఆదర్శంగా  తీసుకోవాలని, దేశభక్తి కలిగి ఉండాలని, జీవిత చరిత్రను చదవాలని,

మహనీయుల జీవిత చరిత్ర ద్వారా చాలా విషయాలు తెలుస్తాయని, అవి విద్యార్థుల జీవితానికి ఉపయోగపడతాయని, క్రమశిక్షణతో మెలగడానికి దోహదపడతాయన్నారు. భగత్ సింగ్ నిరంతరం అధ్యయనం చేసేవారని, కొద్ది సమయంలోనే చాలా పుస్తకాలు  చదివారని, వారి అడుగుజాడలో నడిచి పుస్తక పఠనం చేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. భగత్ సింగ్ ఆలోచన విధానాన్ని ఆచరించి, సమాజం సేవలో భాగస్వామ్యం  కావడమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం ఆర్. ఏకాంబరం, తండా సదానందం, ఎం. యాకాంబరం, రాగి బిక్షపతి, వేముల  నాగేందర్, బి.బాలశౌరెడ్డి, వి రాజేంద్ర చారి, కే. రాములు, ఎం శ్రీనివాస్, కే. పార్వతి,ఎండి .జుబేర్ అలీ, ఫిజికల్ డైరెక్టర్:కొప్పుల శంకర్, వి. రాము, ఏ. సునీల్, ఎస్ .రాధకాంప్లెక్స్ సిఆర్పి ఉదయ్, ఆఫీస్ సబార్డినేట్ యు నవీన్ , లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ స్ఫూర్తితో విద్యారంగ సమస్యలపై ఉద్యమించాలి

-ఎస్ఎఫ్ఐ  జిల్లా కార్యదర్శి ధర్మభిక్షం

-రఘునాథపల్లి, సెప్టెంబర్ 28( ప్రజాజ్యోతి)




ఎస్ ఎఫ్ ఐ  రఘునాథ్ పల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో  షాహిద్ భగత్ సింగ్ 117వ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి ఎస్ ఎఫ్ ఐ  మండల కార్యదర్శి పొదల లవ కుమార్ అధ్యక్షత వహించగా ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి ధర్మభిక్షంముఖ్య అతిథిగా హాజరై నివాళులర్పించి భగత్ సింగ్ స్ఫూర్తితో విద్యారంగ సమస్యలపై ఉద్యమించాలని విద్యార్థుల్లోకానికి తెలిపారు బ్రిటిష్ పాలకుల పరిపాలనలో దేశం గురించి ఆలోచనలు చేసి 21 సంవత్సరంలో తన ప్రాణాన్ని దేశం కోసం త్యాగం చేసిన గొప్ప కమ్యూనిస్ట్ వాది భగత్ సింగ్ అన్నారు దేశ స్వాతంత్ర్య పోరాటాల్లో అలు పెరగని పోరాటాలు చేసి బ్రిటిష్ పాలకుల చేతిలో ఉన్న అధికారాన్ని దేశ ప్రజలకు అప్పజెప్పడ0లో ముఖ్య పాత్ర వహించారు అని అన్నారు ఆ యోధుడి పేరు వింటేనే రోమాలు నిక్కబొడుస్తాయని,బ్రిటీష్ అధికారులు సైతం తమకు తెలియకుండానే శాల్యూట్ చేస్తారు. పన్నెండేళ్లకే ఆ వీరుడు భారతజాతి విముక్తి కోసం కంకణం కట్టాడు. పద్నాలుగేళ్లకే భారత స్వాతంత్ర్య సంగ్రామంలో అడుగుపెట్టాడు. ఇరవైమూడేళ్లకే తన ప్రాణం బలిదానం చేసి యువతరంలో జ్వాలను రగిల్చాడు అన్నారు. భగత్ సింగ్. ధైర్యానికి ప్రతీక భగత్ సింగ్. ధైర్యానికి ప్రతీక. దేశభక్తికి ప్రతిరూపం. భగత్ సింగ్ ధీరత్వానికి మారుపేరు. నవతరానికి ఒక స్ఫూర్తి. భయమెరుగని భారతీయుడు భగత్‌సింగ్. అంతులేని ధైర్యానికి కొలమానం. ఉరితాడుతో ఉయ్యాలలూగిన భారత తేజం. ఆ విప్లవవీరుడి పేరు లేకుండా భారత స్వాతంత్ర్య పోరాట చరిత్రే లేదు. 1907 సెప్టెంబర్ 28న జననం,1907 సెప్టెంబర్ 28న నేటి పాకిస్తాన్‌లోని లాయల్‌పూర్ జిల్లా బంగాలో కిషన్ సింగ్, విద్యావతి దంపతులకు భగత్‌సింగ్ జన్మించారు. చిన్ననాటి నుంచే నరనరాల్లో దేశభక్తిని ఇనుమడింపచేసుకున్నాడు భగత్ సింగ్. అందుకే దశాబ్దాలు గడిచినా ఆ విప్లవవీరుడి త్యాగం ఇంకా సజీవంగానే ఉంది. దేశవిదేశాల్లో ఎన్నో పోరాటాలకు ఆజ్యం పోసింది. కోట్లాదిమందిలో తెగువ నింపింది. ఉరకలేస్తున్న యవ్వనం దేశానికి అంకితం ఉరకలేస్తున్న యవ్వనాన్ని దేశానికి అంకితం చేశాడు. పరవళ్లు తొక్కే పౌరుషాన్ని స్వాతంత్ర్యం సాధించుకునేందుకు పణంగా పెట్టాడు. 12 ఏళ్ల వయసులోనే జలియన్ వాలాబాగ్ దారుణాలను చూసి భగత్ రగిలిపోయాడు. సామ్రాజ్యవాద బ్రిటీష్ పాలకులపై కసి పెంచుకున్నాడు. 14 ఏళ్ల ప్రాయంలోనే మహాత్ముడి పిలుపుతో సహాయ నిరాకరణ ఉద్యమంలోకి దూకాడు. గాంధీ అకస్మాత్తుగా సహాయనిరాకరణ ఉద్యమాన్ని నిలిపేయడం భగత్‌సింగ్‌కు నచ్చలేదు. అందుకే తన పంథాలోనే పోరాటం చేయాలని నిర్ణయించుకున్నాడు. తనకు నచ్చే వేదికలను వెదుక్కున్నాడు. 1926లో నవజవాన్ భారత్ సభ అనే మిలిటెంట్ సంఘాన్ని ఏర్పాటు చేశాడు. ఆ తర్వాత హిందుస్థాన్ సోషలిస్ట్ రిపబ్లికన్ ఆర్మీ అనే సంస్థను స్థాపించి స్వాతంత్య పోరాటాన్ని కొనసాగించాడు. సైమన్ కమిషన్. పోలీసుల దాడి. లాలాలజపతిరాయ్ మృతి 1928లో సైమన్ కమిషన్ వచ్చినప్పుడు పోలీసుల దాడిలో. లాలాలజపతిరాయ్ చనిపోవటంతో భగత్‌సింగ్ నెత్తురు ఉడికిపోయింది. సహచరులతో కలిసి జాతీయ అసెంబ్లీలో బాంబులు వేయాలన్న ప్లాన్ వేశారు. విజిటర్స్ గ్యాలరీ నుండి బాంబులు వేసి ఇంక్విలాబ్ జిందాబాద్ అంటూ నినాదాలు చేస్తూ కరపత్రాలు వెదజల్లారు. 1931 మార్చి 23న లాహోర్‌లో ఉరి బ్రిటీష్ హై కమిషనర్ సాండర్స్ ను కాల్చి చంపాడనే అభియోగం కింద భగత్‌సింగ్‌తో పాటు రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌లను 1931 మార్చి 23న లాహోర్‌లో ఉరి తీశారు. అనంతరం అత్యంత పాశవికంగా భగత్‌సింగ్ మృతదేహాన్ని తెగ నరికి దహనం చేశారు. కానీ భగత్‌సింగ్ ఎవరిని చంపలేదని సాక్షాత్తు పాకిస్థాన్ పోలీస్ శాఖ లాహోర్ న్యాయస్థానానికి తెలిపింది. దీన్ని బట్టి చూస్తే పోరాటయోధుడిని కావాలనే బ్రిటిష్ ప్రభుత్వం హత్య చేసిందని తెలుస్తోంది. ఉరిని తప్పించుకునే అవకాశం ఉన్నా. తన ఉరి దేశ స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తిని పెంచుతుందని చావును ఆహ్వానించాడు. పోరాట యోధుడు భగత్‌సింగ్  చరిత్ర వీరుల్ని, విప్లవ ధీరుల్ని పుట్టిస్తుంది. అలాంటి పోరాట యోధుడే భగత్‌సింగ్. భరతమాత సంకెళ్లను తెంచేందుకు, ఉరితాడునే పూలమాలగా మెడలో వేసుకున్న ధైర్యశాలి. త్యాగం, ఆదర్శానికి భగత్‌సింగ్ నిదర్శనం. అదే నేటి వెలుగు దారి అని వారన్నారు. కావున నేటి విద్యార్థి, యువజన లోకం భగత్ సింగ్ ఆశయ సాధనకు నడుం బిగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ  నాయకులు యాకాన్న రాథోడ్ , ఆర్య, వంశీ, మహేష్, అక్షిత్ తదితరులు పాల్గొన్నారు.

# అనుమతులు గోరంత..తవ్వకాలు కొండంత..







- ప్రకృతి అందాన్ని సర్వనాశనం చేసిన కంపెనీ
- యథేచ్ఛగా సహజ సంపద లూటి
- నేషనల్ హైవే పేరుతో కోట్ల రూపాయల విలువ చేసే మట్టి తరలింపు
- గత నాలుగు నెలలుగా జరుగుతున్న తవ్వకాలు

**ఇనుగుర్తి సెప్టెంబర్ 28 (ప్రజా జ్యోతి):**

మండలంలో కాంట్రాక్టర్ గుట్టను తొవ్వేస్తున్న సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.ఓ పెద్ద గుట్టపై కన్నేసిన కాంట్రాక్టర్ కోట్ల విలువ చేసే మట్టిని నాలుగు నెలలుగా భారి యంత్రాలతో తొడెస్తున్నారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు.వివరాలోకి వెళితే మండంలం లోని తారసింగ్ తండ గ్రామ పంచాయతీ పరిధిలో సర్వే నెంబర్ 311 లో నేషనల్ హైవే పేరిట శ్రీ ఇన్ ఫ్రా టెక్ కంపెనీ పేరుతో గుట్టను గత నాలుగు నెలలుగా భారీ వాహనాలలో తరలిస్తూ ప్రకృతి అందాన్ని సర్వనాశనం చేస్తున్నారు.మండలంలో ఎటుచూసిన పచ్చని కొండలు,ఎర్రటి మొరం గుట్టలు ప్రకృతి సంపద సుందరంగా ఉంటుంది.అలాంటి అందాలు ఉన్న ఈ మండలంలో గుట్టలలో మొరం తవ్వకాలు జరుగుతున్నాయి.గ్రానైట్,కంకర క్వారీల మాదిరిగానే మొరం తవ్వకాలకు భూగర్భ గనుల శాఖ నుంచి అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి.ఇవి పర్యావరాణాన్ని దృష్టిలో ఉంచుకొని రెవెన్యూ,భూ గర్భజలాలు,నీటి పారుదల శాఖల వారు తవ్వకాలకు అనుమతి ఇస్తారు.కాని ఇప్పటి వరకు అధికారులు ఎంత వరకు అనుమతి ఇచ్చారు.ఎంత వరకు తొవ్వుతున్నారనే విషయాన్ని గ్రామస్థులు చర్చించుకుంటున్నారు.నాలుగు నెలలుగా గ్రామంలో ఎంతో ఆహ్లాదకరంగా ఉన్న గుట్టను అంతం చేస్తున్నారని,గుట్ట కాస్త చదను అయ్యాక ఎవరో కబ్జా చేస్తారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు తహశీల్దార్ వివరణ... కొమటిపల్లి రెవెన్యూ పరిధిలోని తారసింగ్ తండ గ్రామ పంచాయతీ లో గల సర్వే నెంబర్ 311లో శ్రీ ఇన్ ఫ్రా కంపెనీ కి మొదట 1 హెక్టర్ కు అనుమతి ఇచ్చామని తిరిగి అదే సర్వే నెంబర్ లో 2.52 హెక్టర్ కు అనుమతి ఇచ్చామని మొత్తానికి సర్వే నెంబర్ 311లో 3.52 హెక్టర్ కు తవ్వకానికి అనుమతి ఇచ్చి హద్దులను ఎర్పాటు చేశామన్నారు.హద్దులు దాటి తవ్వకాలు జరిపినట్లయితే తప్పక చర్యలు తీసుకుంటాం

# ఎరువుల షాపు పై ఆకస్మిక తనిఖీలు



**కేసముద్రం ,సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి):**

మండలం లోని కేసముద్రం విలేజ్ పరిధిలో ఉన్న వ్యవసాయ సహకార కేంద్రమును మండల వ్యవసాయ అధికారి బి. వెంకన్న శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ తనిఖీల్లో భాగంగా పిఓఎస్ మిషన్ బాలన్స్, గోదాం బ్యాలెన్స్, స్టాక్ రిజిస్టర్లు, ఇన్వాయిస్లు, బిల్ బుక్కులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సొసైటీ నిర్వాహకులు రైతులకు, విధిగా బిల్లులు ఇవ్వాలని, ఆధార్ బేస్ మీద మాత్రమే,ఎరువులు సరఫరా చేయాలని, స్టాక్ బోర్డులు మైంటైన్ చేయాలని, స్టాక్ రిజిస్టర్ బిల్ బుక్కులు ఎప్పటికప్పుడు, అప్డేట్ చేసుకోవాలని, సంబంధిత స్టాకు వివరాలను, ప్రతిరోజు మండల వ్యవసాధికారికి తెలియజేయాలని కోరారు.ప్రతి డీలరు ఎరువుల చట్టం 1985 ప్రకారం వ్యాపారం చేసుకోవాలని,ప్రతి రైతు తమకు కావలసిన ఎరువులను ఆధార్ కార్డు తీసుకువెళ్లి ఈ పాస్ మిషన్ ద్వారా మాత్రమే కొనుగోలు చేయాలని పేర్కొన్నారు.

# భైరు వెంకటేశ్వర్లు జన్మదిన సందర్భంగా రక్తదాన కార్యక్రమం



**జనగామ జిల్లా సెప్టెంబర్ 28( ప్రజా జ్యోతి ):-**

.లయన్స్ క్లబ్ ఆఫ్ జనగామ మిలినియం అధ్యక్షుడు లయన్ గాదె నర్సింహాలు అధ్యక్షతన క్లబ్ పూర్వ అధ్యక్షుడు లయన్ భైరు వెంకటేశ్వర్లు పుట్టినరోజు సందర్భంగా స్థానిక జిల్లా ఏరియా ఆసుపత్రి లోపండ్ల పంపిణీ చేసి రక్తదాన కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో లయన్ పూర్వ అధ్యక్షుడు, రెడ్ క్రాస్ మెంబర్, జనగామ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు భైరు వెంకటేశ్వర్లు, గాదె నర్సింహాలు, మేడ పూర్ణ చందర్, రక్తదానం చేశారు.ఇట్టి కార్యక్రమాన్ని ముఖ్యఅతిధిగా పూర్వ రీజియన్ లయన్ శ్రీరాం శ్రీనివాస్ పాల్గొని రక్తదానం చేసినవారికి కోనియాడుచూఆగిపోతున్న శ్వాసకి నీ రక్తం ఊపిరి పొసే నేస్తం అన్నారుఇట్టి కార్యక్రమంలో క్లబ్ కోశాధికారి బండ భిక్షపతి, పూర్వ అధ్యక్షుడు కామిని శ్రీనివాస్ బాబు, దాసరి సుమన్, డాక్టర్ మోర్తాల దివ్య, సంపత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ పై సమరానికి సై





- ఈ ఉద్యమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి
- గ్రామపంచాయతీ కార్యదర్శి రఘు

**పర్వతగిరి, సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి)**

ప్లాస్టిక్ మహమ్మారిపై యుద్ధానికి వర్ధన్నపేట నియోజకవర్గంలోని పలు పంచాయతీలు సిద్ధం అవుతున్నాయి. ప్లాస్టిక్ వినియోగం, విక్రయాలపై ఉక్కుపాదం మోపేందుకు అధికార యంత్రాంగం సన్నద్ధమైంది. శనివారం రోజు పర్వతగిరి మండలకేంద్రలో స్వచ్చతా హి కార్యక్రమంలో భాగంగా ఎంపీడీఓ శంకర్ ఆదేశాల మేరకు స్థానిక గ్రామపంచాయతీ కార్యదర్శి రఘు ఆధ్వర్యంలో ప్లాస్టిక్ కవర్లను ఉపయోగించవద్దని ప్రజలకు అవగాహన కల్పిస్తూ పాఠశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. పండ్ల వ్యాపారులకు, కిరాణా షాపు, మందుల షాప్ నిర్వాహకులకు ప్లాస్టిక్ వస్తువులు వాడకూడదని సూచించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయితీ కార్యదర్శి మాట్లాడుతూ పాలిథిన్ వ్యర్థాల వల్ల కలిగే నష్టాలను దృష్టిలో పెట్టుకుని నిషేధం అమలుకు అందరూ సహకరించాలి. ప్రజారోగ్యాన్ని పరిగణనలోకి తీసుకుని వ్యాపారులు కూడా ప్లాస్టిక్ వస్తువుల విక్రయాలను పూర్తిగా నిలిపివేయాలి. ఈ ఉద్యమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి' అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కరోబార్ కర్ణాకర్, ఏఎన్ఎం హేమలత, ఆశావర్కర్లు స్వప్న, మమత, శోభ, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు చేసిన అనుచిత వ్యాఖ్యలపై ఖండిస్తున్నాం

–ఈనెల 30న మాదిగ సంఘాల ఆధ్వర్యంలో నిరసన సభ



**వర్ధన్నపేట సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి):**
వర్ధన్నపేట మండల కేంద్రంలోని ఎంఎంఆర్ ఫంక్షన్ హాల్లో మాదిగ సంఘల జేఏసీ ఆధ్వర్యంలో వివిధ పార్టీలోని మాదిగ నాయకులు వివిధ ప్రజాసంఘం కుల సంఘాల మాదిగ నాయకులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశం ముఖ్య ఉద్దేశం భారత ప్రధాన న్యాయస్థానం సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ పై అనుకూలమైన తీర్పు ఇవ్వడంతో కొంతమంది మాల నాయకులు ప్రజాప్రతినిధులు చేస్తున్న కుట్రకు వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఉందని అదేవిధంగా వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు మాదిగల పై చేసిన అనుచిత వాక్యాలకు మందకృష్ణ మాదిగ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పై చేసిన వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పాలని తెలియజేస్తూ. ఈనెల 30వ తేదీన వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలో 500 మందితో నిరసన సభ ఏర్పాటు చేస్తున్నామని తెలియజేయడం జరిగింది. మాదిగ నాయకులు మాట్లాడుతూ...గత అసెంబ్లీ ఎన్నికల్లో నిజానికి మాదిగ జాతి ఓటు వేసింది నీకు కాదు కాంగ్రెస్ పార్టీ కి. అడ్డదారిలో కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అయి మాదిగ బిడ్డల సిట్ ని ఎత్తుకెళ్లిన దొంగవు నీవు. మాదిగ బిడ్డలు తిండికి ఉన్న లేకున్నా వాడ వాడన భారతరత్న మహా నేత బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాలను ఏర్పాటు చేసుకొని పూజించే జాతి బిడ్డలు. గుర్తుపెట్టుకోండి ఎమ్మెల్యే నాగరాజు మాదిగ బిడ్డలు మిమ్మల్ని గ్రామాల్లో తిరగనివ్వకుండా చేస్తారు. పోలీస్ ఉద్యోగి గా పనిచేసి లాండ్ ఆర్డర్ పై అవగాహన లేని నువ్వు సుప్రీంకోర్టు తీర్పు ధిక్కరించి మీరు మాలలను ఉసిగొల్పడం కరెక్ట్ కాదన్నారు. ప్రజాక్షేత్రంలో మీరు ఎమ్మెల్యే గా ఉన్నారు కానీ రాష్ట్రంలో మాజీ ఎమ్మెల్యే లు కావొచ్చు,మాజీ ఎమ్మెల్యే లు కావొచ్చు ఏనాడు జాతులమధ్య వైరుధ్యాలు పెట్టిన దాఖలాలైతే లేవు.కానీ మీరు ప్రజాక్షేత్రంలో లేరు కాబట్టి కులాల మధ్య అందులోను మాదిగ మాలల మధ్య గొడవలు పెట్టి రాజకీయ లబ్ది పొందాలని చూస్తున్న వ్యక్తివి నువ్వు. మాదిగ జాతిని గ్రామ గ్రామన చైతన్య పరిచి ఎమ్మెల్యే నాగరాజును అడ్డుకుంటాం. మాదిగ జాతిని విమర్శించే నైతిక హక్కు నీకు లేదని ఇకనుండైన పూర్తి పరిణతో మాట్లాడాలని వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వర్గీకరణ చేస్తుందనే పూర్తి నమ్మకం తెలంగాణ రాష్ట్రంలోని మాదిగలకు ఉందని అన్నారు. నీలాంటి ఒక్కరిద్దరూ ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడినంత మాత్రాన వర్గీకరణ ఆపడం ఎవరివల్ల కాదు అని అన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల పక్షం దళిత నాయకులు మిద్దెపాక రవీందర్,జన్ను రాజు,కంజర్ల రవి,వల్లందాసు కుమార్,జన్ను రాములు,తుల్లా కుమారస్వామి, జక్కి శ్రీకాంత్, శ్రీనివాస్,మహేష్,అంజయ్య,ఎల్లయ్య,వివేకానంద,సురేష్ తదితరులు పాల్గొన్నారు...

## జిల్లా జానపద నృత్యాలలో టీజీఆర్ఎస్ గురుకుల బాలికల విద్యార్థులు రెండవ స్థానం



**కొడకండ్ల / జనగామ, సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి) :**
జనగామలో జిల్లా స్థాయిలో పాఠశాలల విద్యార్థులకు శనివారం నిర్వహించిన జానపద నృత్యాలలో కొడకండ్ల టిజిఆర్ఎస్ బాలికల గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థులు జిల్లా స్థాయిలో రెండవ స్థానం సాధించారు. పాఠశాలకు చెందిన ఎన్. నాగ ప్రణీత, ఎం. సుప్రియ వి. సునయన ఆర్. నందిని, ఎన్. ఇందు జానపద నృత్యాలలో పాల్గొని రెండవ స్థానం పొందినట్లు గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ తమ్మి దిలీప్ కుమార్ తెలిపారు. విద్యార్థినిలు రాష్ట్రస్థాయి జానపద నృత్యాలలో పాల్గొననున్నట్లు తెలిపారు ఈ సందర్భంగా విద్యార్థినిలను ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు అభినందించారు.

## మంత్రి ఉత్తమ్ కుమారెడ్డిని కలిసిన

–సీఎస్సీ అసోసియేషన్ ప్రతినిధులు



**బచ్చన్నపేట, సెప్టెంబర్ 23:(ప్రజాజ్యోతి):**
రాష్ట్ర సివిల్ సప్లయిశాఖా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ని శనివారం సీఎస్సీ బిలేజ్ డిజిటల్ సేవా సొసైటీ ఆధ్వర్యంలో కలిసి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. రాష్ట్రంలో పని చేస్తున్న సీఎస్సీడిజిటల్ కేంద్రాలకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నూతన రేషన్కార్డు రిజిస్ట్రేషన్, ఎడిట్ ఆప్షన్ మైగ్రేషన్, సొంత గ్రామానికి మార్పు వంటి పదుపాయాలను కల్పిస్తూ సీఎస్సీద్వార సేవలు అందించేందుకు అవకాశం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు జ్యోతి కార్యదర్శి రాపెల్లి వెంకటేశ్, ఉపాధ్యక్షులు వినాయక్, కోశాధికారి నాగరాజులు పాల్గొన్నారు.

# ఆదాయం పెంపుపై ప్రత్యేక శ్రద్ధ వహించండి

- బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే
- భువన్ ఆప్ లో సర్వే డేటా నమోదు పురోగతిపై సమావేశం
- అప్డేట్ సమాచార నమోదు తీరుపై దృశ్య మాధ్యమం ద్వారా ఆర్ఐ లకు అవగాహన



**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి):**
రెవెన్యూ అధికారులు ఆదాయ పెంపుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని నగరపాలక సంస్థ కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే అన్నారు. శనివారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్ లో భువన్ ఆప్ లో సర్వే డేటా నమోదు పురోగతిపై ఏర్పాటు చేసిన సమావేశంలో కమిషనర్ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ ఆర్ఐ ల వారిగా కేటాయించిన డివిజన్ ల ప్రాతిపదికన భువన్ యాప్ లో నమోదు చేసిన అసెస్మెంట్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్(సిజిజి) లో బల్దియా పరిధిలో ఉన్న 66 డివిజన్ల అసెస్మెంట్ ల సమాచారం నమోదు చేయడం జరిగిందని అట్టి సమాచారానికి భువన్ అప్ లో నమోదు చేసిన సమాచారంతో సరిపోల్చుకొని చూడాలని ఆర్ఐ లకు సూచించారు. భువన్ ఆప్ లో గల సమాచారం ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా అప్డేట్ (నవీకరణ) చెందుతుందని ఇట్టి విషయంపై ఆర్ఐ లకు అవగాహన అవసరం అని అన్నారు. ఏదైనా సమాచారాన్ని నవీకరించే క్రమంలో అందులో పేర్కొన్న విధంగా కాలమ్స్ లో సమగ్ర సమాచారాన్ని పూరించాలని (అందించాలని) ప్రభుత్వం 2007 లో అందజేసిన గెజిట్ ఉత్తర్వుల ప్రకారం నిబద్ధతతో అసెస్మెంట్ ల సమాచార నమోదు చేపట్టి రెవెన్యూ ఆదాయం పెంపుపై ఆర్ఐ లు దృష్టి సారించాలని సూచించారు. నమోదిత అసెస్మెంట్ ల సమాచారాన్ని ఆర్ఐలు ర్యాండంగా క్షేత్ర స్థాయిలో పర్యటించి (తనిఖీ చేసి) సిజీజీతో పాటు భువన్ ఆప్ లో ఖచ్చితంగా నమోదు జరిగిందో లేదో పరిశీలించాలని సూచించారు. బల్దియా వ్యాప్తంగా 2979 అసెస్మెంట్ల దరఖాస్తుల సమాచారం భువన్ సిజీజీ కి సరిపోలడం (మ్యాచ్) లేదని సంబంధిత ఆర్ఐ లు క్షేత్ర స్థాయిలో పరిశీలించి పిటిఎం నంబర్ ద్వారా దృవీకరణ జరిపి సంబంధిత ప్రాంత డిప్యూటీ కమిషనర్లచే ఎడిట్ జరిగేలా చూడాలని కమీషనర్ అన్నారు. అనంతరం అప్డేట్ (నవీకరణ) ప్రోఫార్మా లో అసెస్మెంట్ సమాచార నమోదు తీరును అధికారులు ఆర్ఐ లకు దృశ్య మాధ్యమం ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ సిహెచ్ రాజేందర్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్లు కృష్ణారెడ్డి, రవీందర్, పన్నుల అధికారి బిర్రు శ్రీనివాస్, ఆర్ వో లు శ్రీనివాస్, యూసిఫోద్దీన్, షహజాదీ బేగం, ఐటి మేనేజర్ రమేష్, ఆర్ఐ లు తదితరులు పాల్గొన్నారు.

# రాజి మార్గమే రాజా మార్గం





**- కేసుల్లో ఇరికి కోర్టు, పోలీస్ స్టేషన్ ల చుట్టూ తిరిగితే నష్టమే తప్పు లాభం ఉండదు**

**-జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి. నారాయణ బాబు .**

**భూపాలపల్లి టౌన్ ,ప్రజా జ్యోతి, సెప్టెంబర్ 28.**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి గౌరవనీయులు శ్రీ పి. నారాయణ బాబు ప్రసంగించారు. ద్వేష భావాలను తగ్గించుకొని కేసుల్లో రాజీ మార్గాన్ని అలవాటు చేసుకోవాలని అన్నారు. రాజి మార్గమే రాజా మార్గం అని, దాంతో విలువైన సమయం, డబ్బు దుర్వినియోగం కాదని అన్నారు. చిన్న చిన్న సమస్యలను పెద్దవి చేసుకొని పంతాలకు పోయి కేసుల్లో ఇరికితే పొలిసు స్టేషన్లు, కోర్టులకు ఎక్కితే నష్టమే తప్ప లాభం ఉండదని జడ్జి గారు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ సివిల్ జడ్జి మరియు న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి గౌరవనీయులు శ్రీ కే. జయరాం రెడ్డి , ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి గౌరవనీయులు శ్రీ ఎన్. రామచంద్రా రావు ,



అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి శ్రీమతి అఖిల , అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బల్ల మహేందర్ , ఓఎస్డీ బోనాల కిషన్ , డిఎస్పీ సంపత్ రావు , బెంచ్ మెంబర్లు లతీఫ్ గారు, రజినీకాంత్ , సంగేమ్ రవీందర్ మరియు సుధారాణి గారు, పోలీస్ అధికారులు, న్యాయవాదులు, కక్షిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ఏబీవీపీ జనగామ ఆధ్వర్యంలో ఘనంగా భగత్ సింగ్ జయంతి

**జనగామ జిల్లా సెప్టెంబర్ 28( ప్రజా జ్యోతి ):-**



అఖిల భారతీయ విద్యార్థి పరిషత్, ఆధ్వర్యంలో జనగామ మండల కేంద్రంలోని వడ్లకొండ గ్రామంలో ఉన్నటువంటి గ్రీన్ వుడ్ హై స్కూల్ లో భగత్ సింగ్ 117వ జయంతిని ఘనంగా నిర్వహించి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా జనగామ జిల్లా టెక్నికల్ సెల్ కన్వీనర్ చిలువేరు హర్షవర్ధన్ మాట్లాడుతూ షాహిద్ భగత్ సింగ్ దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలను తృణప్రాయంగా చూసి ఉరికొయ్యను ముద్దాడి భారత మాత దాస్యశృంఖలాలను విడిపించేందుకు ప్రాణత్యాగం చేసినటువంటి వీరుడు భగత్ సింగ్ అని అన్నారు, ఆయన చిన్ననాటి నుంచే జాతీయవాదాన్ని ఊపిరిగా మలచుకున్నటువంటి వ్యక్తి అని అన్నారు, భగత్ సింగ్ ఒక భారతీయ విప్లవాత్మక స్వాతంత్ర్య సమరయోధుడిగా ఆయన 23 సంవత్సరాల వయస్సులోనే బ్రిటిష్ వలసవాదులచే ఉరితీయబడ్డాడు అంటే అతనికి దేశం మీద ఉన్న ప్రేమ మరియు దేశ స్వాతంత్ర్యం కోసం అయన తీసుకున్న సంకల్పం ఏలాంటిదో అర్ధం అవుతుందాని అన్నారు అంతేకాకుండా భగత్ సింగ్ 'ఇంక్విలాబ్ జిందాబాద్' నినాదాన్ని ప్రాచుర్యంలోకి తెచ్చాడానీ , ఇది భారత స్వాతంత్ర్య ఉద్యమానికి కేంద్ర బిందువుగా మారిందని అన్నారు, షహీద్ భగత్ సింగ్ జయంతి సందర్భంగా ఆయన్ని ఈ దేశం మొత్తం స్మరించుకుంటుందాని భారతదేశ స్వాతంత్ర్యం కోసం అతని త్యాగం మరియు అచంచలమైన అంకితభావం తరతరాలకు స్ఫూర్తినిస్తూనే అయన ధైర్యసాహసాలు, మరియు అతను భారత జాతి స్వేచ్ఛ కోసం చేసిన పోరాటానికి అవిశ్రాంత పోరాటానికి ఎప్పటికీ చిహ్నంగా ఉంటాడానీ అన్నారు

ఈయొక్క కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ మహ్మద్ సల్లాహ్ఉద్దీన్, స్కూల్ యాజమాన్యం మరియు ఏబీవీపీ నాయకులు రాము, రాజు, సంపత్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# ప్రపంచ రేబిస్ దినోత్సవ అవగాహన సదస్సు



**జనగామ జిల్లా సెప్టెంబర్28( ప్రజా జ్యోతి ):-**

ప్రపంచ రేబిస్ దినోత్సవ అవగాహన సదస్సు కార్యక్రమంలో గౌరవనీయులు జిల్లా కలెక్టర్ భాష సదస్సును ఉద్దేశించి అమూల్యమైన సందేశం ఇవ్వడం జరిగింది .ఈ కార్యక్రమంలో రెబిస్ వల్ల జరిగే నష్టాలకు జరగకుండా ఉండే జాగ్రత్తల గురించి కలెక్టర్ చాలా చక్కగా వివరించారు. అలాగే ఈ సదస్సు కార్యక్రమంలో కళాశాల సీడీసీ చైర్మన్ శ్రీ గట్టు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ రేబిస్ వ్యాధి వల్ల మనం బయటపడడం ఎలా అని డాక్టర్లు వివరించడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ మరియు ఈ సదస్సు లో అవగాహన తీసుకున్న విద్యార్థిని విద్యార్థులందరూ కూడా మిగతా తోటి మిత్రులందరికీ కూడా అవగాహన కల్పించవలసిన బాధ్యతలను తెలియజేశారు.


## జనగామ మున్సిపాలిటీ లో గత నాలుగు సంవత్సరాల ఆడిట్ వివరాలు బయట పెట్టాలి

**- యాసారపు కరుణాకర్**

**జనగామ జిల్లా సెప్టెంబర్ 28(ప్రజాజ్యోతి):-**



ఈ నెల 30 వ తారీకు నాడు జరిగే మున్సిపల్ సర్వసభ్య సమావేశంలో గత నాలుగు సంవత్సరాల ఆడిట్ వివరాలు బయట పెట్టాలి అని కౌన్సిలర్ లు అందరూ ముక్తకంఠంతో కౌన్సిల్ లో తీర్మానం చేయాలి అని జనగామ కాంటెస్ట్ ఎమ్మెల్యే, జాతీయ మానవ హక్కుల కమిటీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి యాసారపు కరుణాకర్, పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఉన్న ఏకైక మున్సిపాలిటీ అయినా జనగామ లో గత కొన్ని సంవత్సరాల నుండి ఖర్చు చేసిన నిధుల వివరాలు బయట పెట్టడం లేదని ఇప్పటికైనా కౌన్సిలర్ అందరూ ఆడిటింగ్ వివరాలు బయట పెట్టాలని ఏకవాక్య తీర్మానం సభలో ప్రవేశపెట్టాలని కోరారు లేనియెడల కౌన్సిలర్ అందరూ దీనికి బాధ్యత వహించాలని అన్నారు.జనగామ మున్సిపాలిటీ లో అవినీతి రాజ్యం ఎలుతున్నది అని గత కమిషనర్ ఏసీబీ కి పట్టుబడటం దీనికి నిదర్శనం అని అన్నారు.జనగామ ఎంఎల్ఏ పల్లా రాజేశ్వర్ రెడ్డి ,భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ,ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి అందరూ చొరవ తీసుకుని ఆడిట్ వివరాలు బహిరంగ పరిచేలా చూడాలని కోరారు.లేని యెడల జనగామ మున్సిపాలిటీ పరిది లో ప్రజలు ఇంటి పన్ను, నల్లా పన్ను,ట్రేడ్ లైసెన్సు ఫీస్ తదితర పన్నులు కట్టవద్దని పిలుపును ఇవ్వాల్సి వస్తుంది అని అన్నారు.



NATIONAL HUMAN RIGHTS COMMITTEE (NHRC)

# రంగశాయిపేట పశు వైద్యశాలలో రేబిస్ దినోత్సవం




**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి):**
నగరంలోని 42వ డివిజన్ రంగశాయిపేటలో గల పశు వైద్యశాలలో ప్రపంచ రేబిస్ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం శునకాలకు ఉచిత వ్యాధి నిరోధక టీకాలు అందించారు. స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో తమ పెంపుడు జంతువులకు ఉచిత టీకాలు వేయించారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ జెడి డా. బాలకృష్ణ, ఎడి, స్థానిక పశువైద్య అధికారి డా. ఝాన్సీ, విఏఎస్ హసీనా బేగం, విఏ వీరమ్మ, ఓఎస్ రమేష్, స్థానిక కాంగ్రెస్ నాయకులు దామరకొండ కరుణాకర్, పూసల కిరణ్, దేవులపల్లి మధు, కమలాకర్, సునీల్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో ఎంజీఎం సూపరిండెంట్ కి ఘన సన్మానం



వరంగల్ సిటీ, సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి):
ఎంజీఎం సూపరిండెంట్ గా పూర్తి అదనపు బాధ్యతలు చేపట్టిన డాక్టర్ చిలుక మురళిని వరంగల్ జిల్లా టీఎన్జీవోస్ అధ్యక్షుడు గజ్జల రామ్ కిషన్ ఆధ్వర్యంలో శనివారం ఎంజిఎంలోని వారి కార్యాలయంలో శాలువా బొకేతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా టీఎన్జీవోస్ అధ్యక్షులు గజ్జల రామ్ కిషన్ మాట్లాడుతూ ఉత్తర తెలంగాణకు పెద్దదిక్కుగా ఉన్న ఎంజీఎం ఆసుపత్రిలో అందరి సహకారంతో పేదలకు వైద్య సదుపాయాలు అందించడంలో సహకరిస్తామని అన్నారు. అదేవిధంగా ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కూడా సూపరిండెంట్ చొరవ తీసుకోవాలని ఆకాంక్షించారు. ఎంజీఎం సూపరిండెంట్ మాట్లాడుతూ ఉద్యోగులు, డాక్టర్లు, పారామెడికల్ సిబ్బంది మరియు ఫోర్త్ క్లాస్ ఎంప్లాయిస్ అందరి సహకారంతో ప్రజలకు మెరుగైన సేవలు అందించగలుగుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గాదె వేణుగోపాల్, కోశాధికారి పాలకుర్తి సదానందం, జిల్లా బాధ్యులు గద్దల రాజు, శంకేసి రాజేష్, యూసఫ్, గణేష్ ఎంజీఎం యూనిట్ బాధ్యులు యాదగిరి, నాగేశ్వరరావు, కిషన్, రమేష్, గోపి ,వినోద్, శివన్నారాయణ మరియు జిల్లా సంఘ నేతలు తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గా ఇస్లావత్ సుధాకర్ ఏఎంసీ వైస్ చైర్మన్ మదన్ గోపాల్ నియామకం

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 28(ప్రజాజ్యోతి)**
సీరోలు మండలానికి చెందిన ఇస్లావత్ సుధాకర్ ను మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా,వైస్ చైర్మన్ గా మహబూబాబాద్ పట్టణ కేంద్రానికి చెందిన ప్రముఖ మిర్చి వ్యాపారి మదన్ గోపాల్ లోయను నియామకం చేసేందుకు సంబంధిత శాఖ నుండి ఉత్తర్వులు విడుదల అయినట్లు సమాచారం. ఇస్లావత్ సుధాకర్ సిరోలు మండల శివారు రేకుల తండాకు చెందిన నిరుపేద వ్యవసాయ కుటుంబానికి చెందిన ఇస్లావత్ లాలు-శాంతి లకు జన్మించిన ఏకైక కుమారుడు సుధాకర్.ఆ దంపతులకు ఇద్దరు కూతుళ్లు కాగా రెండవ సంతానమైన సుధాకర్ ను ఉన్నత విద్యను అభ్యసించేందుకు తల్లిదండ్రులు రాత్రింబవళ్లు శ్రమించి ఉన్నత విద్యావంతుడిగా తీర్చిదిద్దారు.సుధాకర్ ప్రాథమిక విద్యాభ్యాసం సీరోలులో,ఇంటర్ మహబూబాబాద్ లో,డిగ్రీ వరకు ఖమ్మంలో కొనసాగించి అటుపిమ్మట ఉన్నత విద్యాభ్యాసం కొరకు ఆంధ్రప్రదేశ్ లోని గుంటూరు జిల్లాలో గల ఆచార్య నాగార్జున యూనివర్సిటీ నుండి పీజీ పట్టాతో పాటు గోల్డ్ మెడల్ సాధించి యూనివర్సిటీలో అత్యుత్తమమైన విద్యార్థిగా పేరు తెచ్చుకున్నారు. చిన్నప్పటి నుండే రాజకీయ లక్షణాలు కలిగిన సుధాకర్ ఎన్ఎస్యుఐ లో చేరి చదువుతో పాటు విద్యార్థుల సమస్యలను పరిష్కరించేందుకు ముందు వరుసలో నిలబడి అనేకమంది విద్యార్థుల సమస్యలను పరిష్కరించిన నైపుణ్యం గల వ్యక్తి సుధాకర్ చదువుతో పాటే తన స్వరాష్ట్ర సాధన కోసం మలిదశ తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొని తన మాతృ రాష్ట్రం సాధన కోసం అనేక ఉద్యమంలో పాల్గొన్నారు. తెలంగాణ సాధన కొరకు మే 28-2010న మానుకోట రైల్వే స్టేషన్ లో నిర్వహించిన రైలు రోకో కార్యక్రమంలో పాల్గొని ఆనాటి సమైక్య ఉద్యమకారులను వెను తిరిగేలా చేసిన విద్యార్థి ఉద్యమ కారులలో




సుధాకర్ ప్రధాన భూమిక పోషించడమే కాక వారి తూటాలకు ఆనాడు నెత్తురోడుతున్న సహచర విద్యార్థి,మానుకోట ప్రాంత ఉద్యమకారులను తమ స్వహస్తాలతో ప్రభుత్వ,ప్రైవేట్ ఆస్పత్రులకు తరలించి చికిత్స అందించేందుకు విశేష కృషి చేశారు.ఇటు చదువు అటు యన్ ఎస్ యు ఐ (ఎన్ఎస్యుఐ)విద్యార్థి సంఘానికి అధ్యక్షుడిగా కొనసాగుతూ అనేక ఉద్యమాలకు రథసారధిగా కొనసాగుతూనే కాంగ్రెస్ పార్టీకి సేవ చేస్తూ వచ్చాడు. డోర్నకల్ నియోజకవర్గంలో అందరితో పరిచయాలు కలిగి అనేక మండలాలలో ప్రభుత్వ విప్ డాక్టర్ రామ్ చందర్ నాయక్ గెలుపు కోరుతూ కాంగ్రెస్ పార్టీ తరపున 2023 అసెంబ్లీ ఎన్నికలలో క్షేత్రస్థాయిలో ఆయన చేసిన కృషిని కాంగ్రెస్ పార్టీ గ్రహించి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ జాటోత్ రాంచందర్ నాయక్ ఈ పదవికి సిఫారస్ చేసి వారికి చైర్మన్ పదవి వచ్చేలా కృషి చేశారు.

# రఘునాథపల్లి మండల కేంద్రంలో ఏసీబీ కాటన్ సర్చ్

**-స్టేషన్ఘన్పూర్ ఏసీబీ బి ఎన్ శర్మ**

**రఘునాథపల్లి, సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి)**
వరంగల్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు స్టేషన్ఘన్పూర్ ఎసిపి బీన్ శర్మ నేతృత్వంలో రఘునాథపల్లి మండల కేంద్రంలో శనివారం పోలీసులు వాహనాలు తనిఖీ చేశారు. ఈసందర్భంగా స్టేషనఘన్పూర్ ఎసిపి భీమ్ శర్మ మాట్లాడుతూ రోడ్డుపై వాహనాలు నడిపే వాహనదారులు వాహనానికి సంబంధించిన అన్ని పత్రాలను కలిగి ఉండాలని, బస్టాండ్ వద్ద సాయంత్రం వాహనాలు తనిఖీ చేపట్టారు. వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడుపరాదని, ద్విచక్రవాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు.తల్లిదండ్రులు చిన్నపిల్లలకు వాహనాలు ఇవ్వవద్దని, ప్రమాదాలు కొనితెచ్చుకోవద్దని తెలిపారు. ముఖ్యంగా గ్రామాల్లోని యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, దొంగలపట్ల అపరిచిత వ్యక్తులపట్ల అనుమానాస్పదంగా కనిపించిన వ్యక్తులపట్ల అప్రమత్తంగా ఉండాలని, వెంటనే 100కు డయల్చేసి సమాచారం అందించాలన్నారు. గ్రామంలో సీసీకెమెరాలు ఏర్పాటు చేసుకుని దొంగతనాలను నిర్మూలించాలని ఆయన తెలిపారు. ఎవరైనా సైబర్నేరాలకు గురైతే సమాచారం అందించాలన్నారు. కార్యక్రమంలో



రఘునాథ్ పల్లి, స్టేషనన్పూర్ సీఐ లు ఎడవల్లి శ్రీనివాసరెడ్డి,వేణు, ఎస్ ఐ లు నరేష్, శ్రవణ్,పోలీస్ సిబ్బంది ఏ ఎస్ ఐ రాజమౌళి, హెడ్ కానిస్టేబుల్ సయ్యద్ నాసర్, మాధవరావ్,కానిస్టేబుల్లు యుగంధర్, వీరేందర్, రాజు కుమార్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భగత్ సింగ్ జయంతి కార్యక్రమం

**కొడకండ్ల / జనగామ, సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి) :**
భగత్ సింగ్ జయంతి సందర్భంగా శనివారం మండల కేంద్రంలోని భగత్ సింగ్ యూత్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. భగత్ సింగ్ ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భగత్ సింగ్ యూత్ సభ్యులు ఎం. అశోక్, వి. మహేష్, ఎం. సోమన్న, వి. లక్ష్మయ్య, పి. రాజు, కే. కృపాకర్, కే. జగన్, కే. రాజశేఖర్, ఎం. ఉపేందర్, ఎం. అంజయ్య, ఎం. వంశీ, కే. సోమేష్ తదితరులు పాల్గొన్నారు.



# మీ గెలుపే లక్ష్యంగా పనిచేస్తాం..





-వరంగల్ ఎంపీ కావ్య, పరకాల ఎమ్మెల్యే రేవూరి.

పరకాల, సెప్టెంబర్ 27,ప్రజా జ్యోతి.

సెలక్షన్, ఎలక్షన్ మీదే స్థానిక సంస్థల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి పిలుపునిచ్చారు.స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలను నాయకులను ఎన్నికలకు సన్నద్ధం చేసేందుకు పరకాల నియోజకవర్గంలో లలిత కన్వెన్షన్ హాల్లో శనివారం ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలకు సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా వరంగల్ ఎంపీ కడియం కావ్య, కూడా చైర్మన్ ఇనుగాల వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు. కార్యకర్తలను ఉద్దేశించి వరంగల్ ఎంపీ కడియం కావ్య, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ మా గెలుపుకు రాత్రి పగలు కష్టపడ్డ కార్యకర్తల రుణం తీర్చుకునేందుకు, పది సంవత్సరాల నుండి కాంగ్రెస్ జెండా మోసిన కార్యకర్తలకు మొదటి ప్రాధాన్యత ఇస్తూ మీ రుణం తీర్చుకునేందుకు మిమ్ములను స్థానిక సంస్థల్లో గెలిపించే బాధ్యత మాపై ఉందని అన్నారు. నా సొంత నిర్ణయాలతో ఏ పని చేయడం లేదని గ్రామ కార్యకర్తల అంతిమ నిర్ణయాలతోనే స్థానిక సంస్థలలో పోటీ చేసే వ్యక్తులను నిర్ణయించడం జరుగుతుందని అన్నారు. గ్రామంలో స్థానిక సంస్థలకు పోటీ చేసే నాయకులు ప్రజల మన్ననలు పొందాలని, పనిచేసే నాయకత్వ సామర్థ్యం ఉండాలని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు చేసిన సంక్షేమ పథకాలను ప్రజల లోకి తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దొమ్మటి సాంబయ్య, పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మార్క విజయ్ కుమార్, భీమ గాని సౌజన్య, మున్సిపల్ చైర్ పర్సన్ సోద అనితా రామకృష్ణ, పరకాల పట్టణ అధ్యక్షుడు కొయ్యాడ శ్రీనివాస్, రూరల్ అధ్యక్షుడు కట్కూరి దేవేందర్ రెడ్డి, నడికూడ అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్, మాజీ జెడ్పిటిసిలు, ఎంపీటీసీలు, సర్పంచ్లు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గాంధీజీ విగ్రహాన్ని కూడలిలో ఏర్పాటు చేయాలి



పరకాల, సెప్టెంబర్ 27,ప్రజా జ్యోతి.

దేశ స్వతంత్రం కోసం తెల్ల దొరలతో పోరాటం చేసి స్వతంత్ర సంగ్రామంలో ముందు వరుసలో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహాన్ని పరకాల కూడలిలో ఏర్పాటు చేయాలని పరకాల బిజెపి పట్టణ అధ్యక్షుడు మార్త బిక్షపతి ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మార్త బిక్షపతి మాట్లాడుతూ దేశం కోసం కృషి చేసి ప్రపంచమే గుర్తించిన మహాత్మా గాంధీ విగ్రహాన్ని గత పాలకుల అలసత్వంతో పరకాలలో లేకుండా చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పుడున్న స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి గాంధీ విగ్రహాన్ని పెట్టేందుకు ముందుకు రావడం స్వాతిస్తున్నామని కానీ ఆ విగ్రహాన్ని ఏదో మూలన ఏర్పాటు చేయకుండా కూడలిలో ఏర్పాటు చేసి ఆ కూడలికి గాంధీ చౌక్ గా పేరు పెట్టాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు దేవునూరి మేఘనాథ్ ,తొమ్మిదో వార్డ్ కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణ చారి, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు బాసాని సోమరాజు, భూపాలపల్లి జిల్లా బీజేవైఎం అధ్యక్షులు సయ్యద్ గాలిప్, పట్టణ ప్రధాన కార్యదర్శి గాజుల నిరంజన్, ఉపాధ్యక్షులు మిడిదొడ్డి నరేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ మార్త రాజభద్రయ్య, సీనియర్ నాయకులు పావుశెట్టి శ్రీనివాస్, మహిళా మోర్చా అధ్యక్షురాలు వెలిశెట్టి శారద తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విధ్యార్థులు

-అభినందించిన యంపిడీఓ, ఉపాధ్యాయులు.



పరకాల, సెప్టెంబర్ 27,ప్రజా జ్యోతి.

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర స్థాయి క్రీడల ఎంపిక హన్మకొండ సెయింట్ గాబ్రియేల్ స్కూల్ ఆవరణలో జరగగా ఇద్దరు పరకాల ప్రభుత్వ పాఠశాల 10 వ తరగతి విద్యార్థి ఏ తేజశ్విని, 9 వ తరగతి విద్యార్థి బి అనూష ఫుట్బాల్ జట్టుకు ఎంపిక అయి అక్టోబరు 3 నుండి 5 వరకు మెదక్ లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలో పాల్గొనే విద్యార్థులను స్థానిక ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు, బాలుర పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులు అభినందించారు.ఈ కార్యక్రమంలో నాగారం పాఠశాల హెచ్ఎం నామాని సాంబయ్య, పరకాల ప్రభుత్వ బాలుర పాఠశాల హెచ్ఎం సురేందర్, ఉపాధ్యాయులు ఎండి షేక్ దావుద్, దొమ్మటి భద్రయ్య, పి.సుచరిత, ఓ.భాగ్యమ్మ, మండల పరిషత్ కార్యాలయ పర్యవేక్షకులు సిహెచ్ శైలశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమిని కబ్జాదారుల నుండి రక్షించండి

-అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు పంపించండి

-సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి



కాజీపేట, సెప్టెంబర్ 28 ,ప్రజాజ్యోతి

కాజీపేట, హనుమకొండ.. మండలాల్లో విస్తరించి ఉన్న న్యూ శాయంపేట్ పులిగుట్ట వద్ద ఉన్న ప్రభుత్వ భూమిని కబ్జాదారుల నుండి రక్షించి పేదలకు పంచండని శనివారం హనుమకొండ, కాజీపేట సమ తాసిల్దార్ లకు సిపిఎం ఆధ్వర్యంలో సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి మాట్లాడుతూ న్యూ శాయంపేట్ లో గల. 964, 966. సర్వే నెంబర్లలో సుమారు ప్రభుత్వ భూమి 49 ఎకరాల భూమి కలదని అట్టి భూమిని రియల్ ఎస్టేట్ మాఫియా భూకబ్జాదారులు వందల కోట్ల రూపాయల విలువైన భూమిని కొల్లగొడుతూ దర్జాగా సాదాసీదాగా ఇండ్ల నిర్మాణం చేస్తున్నారని వెంటనే అధికారులు వారిపై చర్య తీసుకుని అట్టినిర్మాలను తొలగించి భూకబ్జా గురైన భూమిని సరిహద్దులు ఏర్పాటు చేసి భూమిని అర్హులైన పేద ప్రజలకు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజలు ఇళ్ల స్థలాలు లేక పక్కా ఇల్లు లేక నగరంలో దుర్భర జీవితం గడుపుతున్నారని తెలిపారు. లేనిపక్షంలో ప్రజలను సమీకరణ చేసి భూ పోరాటాలు నిర్వహిస్తాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా.. సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, కాజీపేట మండల కార్యదర్శి మునగాల బిక్షపతి, హనుమకొండ మండల కార్యదర్శి. ఎషబోయిన శ్రీనివాస్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు వేల్పుల సారంగపాణి, పూర్ణచందర్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# వైద్యం వికటించి బాలుడు మృతి

-డాక్టర్ నిర్లక్ష్యంతో మృతి చెందినట్లు బంధువుల ఆరోపణ



పరకాల, సెప్టెంబర్ 28 ,ప్రజాజ్యోతి.

పరకాల పట్టణంలో వైద్యం వికటించి బాలుడు మృతి చెందాడు. దానికి కారణం డాక్టర్ నిర్లక్ష్యమని బంధువులు ఆరోపిస్తున్నారు. వివరాలు లోకి వెళ్తే పరకాల పట్టణంలో ఒక ప్రముఖ హాస్పిటల్ లో వరికొలుకు చెందిన శైలజ మొదటి కాన్పులో బాలుడు జన్మించాడు. పుట్టిన తర్వాత బాబు చాలా ఆరోగ్యంగా ఉన్నాడని పిల్లల డాక్టర్ చెప్పడం జరిగిందని, టీకా కోసం పిల్లల ఆసుపత్రి కి తీసుకెళ్లగా, ఇంజక్షన్ లు వేయగానే బాలుడు మృతి చేసినట్లు అమ్మమ్మ రమ ఆరోపిస్తుంది. బంధువులు డాక్టర్ నిర్లక్ష్యం వలెనే బాబు చనిపోయాడని ఆరోపిస్తున్నారు. పరకాల పోలీస్ స్టేషన్లో బాబు బంధువులు కేసు పెట్టుకున్నట్లు సమాచారం.